

పంట కాలువల నిర్వహణ, నీటి పంపిణీలో ఏఈఈల పాత్ర కీలకం. అయితే ఉమ్మడి జిల్లాలో 201 ఏఈఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లా కేంద్రాలకు దూరంగా ఉండే సాగునీటి ప్రాజెక్టుల్లో పనులు చేసేందుకు ఇంజనీర్లు ఆసక్తి చూపడం లేదు. శ్రీశైలం, వెలుగుగోడు ప్రాజెక్టులు, ఆదోని మైనర్ ఇరిగేషన్‌లో విధులు నిర్వహించేందుకు ఏఈఈలు ఆసక్తి చూపడం లేదు. శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో 34 ఏఈఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తెలుగుగంగ ప్రాజెక్టు వెలుగోడు డివిజన్, ఆదోని మైనర్ ఇరిగేషన్ సబ్ డివిజన్‌లో ఒక్క అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఏఈఈ) కూడా లేరు. లస్కర్లు కాలువల నిర్వహణ చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి కాలువలు నిర్వహణ బాధ్యతలు ఎవరు చూడాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.





ఆ ప్రాజెక్టుల్లో పని చేయం

- శ్రీశైలం, వెలుగోడు ప్రాజెక్టుల్లో విధి నిర్వహణకు ఇష్టపడని ఇంజనీర్లు
- ఉమ్మడి జిల్లాలో 201 ఏఈఈ పోస్టులు ఖాళీ
- అరకొర పనులున్న డివిజన్లలో పోస్టింగ్ కోసం ఆరాటం
- ఏఈఈల బదిలీలకు సిఫారసు లేఖలు ఇస్తున్న ఎమ్మెల్యేలు
- లస్కర్లతో నెట్టుకొస్తున్న ఉన్నతాధికారులు

కర్నూలు, మే 31 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టు, తెలుగుగంగ ప్రాజెక్టు, శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఆర్‌బీసీ), కర్నూలు-కడప (కేసీ) కెనాల్, తుంగభద్ర దిగువ కాలువ (టీబీపీ ఎల్లెల్సీ).. వంటి ప్రధాన సాగునీటి వనరులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల పరిధిలో దాదాపుగా 7.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. వీటితో పాటు చిన్ననీటి పారుదల శాఖ పరిధిలోని వివిధ చెరువుల ద్వారా సుమారుగా 45 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాల్సి ఉంది. ప్రాజెక్టులు, కర్నూలు ఎంఐ డివిజన్ పరిధిలో 399 మంది ఏఈఈ పోస్టులు ఉన్నాయి. అందులో 198 స్థానాలు భర్తీ చేయగా.. 201 ఏఈఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 49.62 శాతం పోస్టులే భర్తీ చేశారు. వివిధ ప్రాజెక్టుల్లో పరిధిలోని డివిజన్, సబ్ డివిజన్లలో ఆనిష్పత్తి ప్రకారం పోస్టులు భర్తీ చేశారేమో అను కుంటే పొరబడినట్లే. ఎందుకంటే.. కీలకమైన సాగునీటి కాలువలు పర్యవేక్షించే డివిజన్లలో ఒక్క ఏఈఈ కూడా లేరు. ఇలాగైతే ఖరీఫ్ సీజన్‌లో నీటి నిర్వహణ ఎలా సాధ్యం..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

వామ్మో.. శ్రీశైలం డ్యాంకా..?

శ్రీశైలం డ్యాంలో.. తెలుగుగంగ ప్రాజెక్టు వెలుగోడు ప్రాజెక్టుల్లో ఇంజనీర్‌గా విధులు నిర్వహించం.. మాకు ఎమ్మెల్యేల, ఎంపీల సపోర్టు ఉంది.. అని కొందరు ఇంజనీర్లు అంటున్నారు. తాము అడిగిన ప్లేస్ ఇవ్వాలని పలువురు ఇంజనీర్లు ఎమ్మెల్యేల సిఫారసు లేఖలతో బదిలీకి దరఖాస్తు పెట్టుకుంటున్నారు. కొందరైతే ఏకంగా ఎంపీ సహా ఆ పార్లమెంట్ పరిధిలో ఉండే ఆరేడుగురు ఎమ్మెల్యేల సిఫారసు లేఖలతో దరఖాస్తు చేసినట్లు తెలుస్తున్నది. చేతి నిండా పనులుండి.. నెలనెల వాటా రూపంలో డబ్బులు వచ్చే డివిజన్లు, లేదంటే ఎలాంటి పనులు లేకుండా రియల్ ఎస్టేట్ వంటి ప్రైవేటు వ్యాపారాలు చేసుకోవడానికి వీలైన క్వాలిటీ కంట్రోల్, గేజింగ్, జిల్లా కేంద్రాలకు దగ్గర ఉండే డివిజన్లలో పోస్టింగ్ కోసం పైరవీలు చేస్తున్నారు. వారికే ఎమ్మెల్యేలు సిఫారసు లేఖలు ఇస్తున్నారు. రాయలసీమ జిల్లాలకు సాగునీరు అందించే జీవనాడి శ్రీశైలం ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు పరిధిలో శ్రీశైలం డ్యాం నిర్వహణ సర్కిల్, సీ అండ్ బీ డివిజన్, డ్యాం నిర్వహణ.. వంటి మూడు డివిజన్లు ఉన్నాయి. వీటిలో 44 ఏఈఈ పోస్టులు ఉంటే 10 పోస్టులే భర్తీ చేశారు. 34 ఏఈఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

మిగతా 7వ పేజీలో

రేపటి నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభం

డీఐఈవో శంకర్‌నాయక్

నంద్యాల ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సోమవారం నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభించనున్నట్లు డీఐఈవో శంకర్‌నాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు వేసవి తరగతులు ఉన్నాయని, తిరిగి సోమవారం నుంచి కళాశాలలు పునఃప్రారంభించనున్నట్లు తెలిపారు. జూలై 17 నుంచి 19వ తేదీ వరకు యూనిట్-1, ఆగస్టు 18 నుంచి 20వ తేదీ వరకు యూనిట్ -2, సెప్టెంబరు 15 నుంచి 20వ తేదీ వరకు క్వార్టర్లీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 5వ తేదీ వరకు దసరా సెలవులు, అక్టోబరు 6న కళాశాలలు పునఃప్రారంభం, అక్టోబరు 22 నుంచి 24వ తేదీ వరకు యూనిట్-3 పరీక్షలు, నవంబరు 17నుంచి 22వ తేదీ వరకు అర్ధ సంవత్సర పరీక్షలు, డిసెంబరు 15 నుంచి ప్రీఫైనల్ - 1 పరీక్షలు జరుతాయని తెలిపారు. 2026 జనవరి 10 నుంచి 18వతేదీ వరకు సంక్రాంతి సెలవులు, జనవరి 21వ నుంచి 28వతేదీ వరకు ప్రీఫైనల్ పరీక్షలు--2, ఫిబ్రవరి నెలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు, ఫిబ్రవరి, మార్చి నెలలో మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు థియరీ పరీక్షలు, మార్చి 18వతేదీన చివరి వర్కింగ్ డే గా ప్రకటించారని డీఐఈవో తెలిపారు. మొత్తం అకడమిక్ సంవత్సరం 314రోజులు కాగా ఆదివారాలు, రెండో శనివారాలు, పబ్లిక్ హాలిడేస్, ఇతర సెలవుదినాలు కలుపుకొని 79 సెలవుదినాలుండగా 235 రోజులు పని దినాలుగా ప్రకటిస్తూ ఇంటర్ బోర్డు క్యాలెండర్ విడుదల చేసిందని చెప్పారు.

మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల

నంద్యాల ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): ఏపీ మెగా డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 6వతేదీ నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు ప్రతి రోజు రెండు సెషన్స్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి 73,649 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు రెండో సెషన్‌లో పరీక్షలు జరుగనున్నాయి. ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్, పీజీటీ, పీడీ పోస్టులకు పరీక్ష మూడు గంటల పాటు ఉంటుంది. ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు నిర్వహిస్తారు. టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపాల్ అభ్యర్థులకు ఆంగ్లభాషా నైపుణ్య పరీక్ష ఉంటుంది. గంటన్నర పాటు కాలవ్యవధిగా నిర్ణయించారు. చివరి పరీక్ష పూర్తయిన తర్వాత రెండో రోజు నుంచి ప్రాథమిక కీ విడుదల చేస్తారు. దీనిపై అభ్యంతరాలు స్వీకరించడానికి ఏడు రోజుల సమయం ఇస్తారు. అభ్యంతరాలు పూర్తయిన తేదీ నుంచి 7 రోజుల తర్వాత తుది కీ విడుదల చేస్తారు. ఆ తర్వాత ఏడు రోజుల్లో డీఎస్సీ ఫలితాలను ప్రకటించనున్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

ఎవరైనా సరే..చర్యలు తప్పవు

- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదికలు ఏమయ్యాయి.?
- జాతీయ రహదారి నిర్మాణంపై ప్రత్యేక విచారణకు ఆదేశించిన మంత్రి జనార్దన్‌రెడ్డి



పరిశీలిస్తున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన పేపర్‌ను చూస్తూ నేషనల్‌హైవే పీడీతో మాట్లాడుతున్న మంత్రి

నందికొట్కూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): 340-సి జాతీయ రహదారి నిర్మాణం పనుల్లో నాణ్యత లోపిస్తే ఎవ్వరి మీదైనా చర్యలు తప్పవని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణ సమీపంలోని 340-సి జాతీయ రహదారిని మంత్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారి ప్రారంభమైన రెండు నెలలకే దెబ్బతినడం ఏమిటని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణంలో వాడిన మట్టి నాసిరకంగా ఉందని ఆయన అన్నారు. గతంలో రోడ్డు సైడ్ వాల్‌కు రివిటింగ్ చేసేవారని, అధునాతన టెక్నాలజీ ప్రకారం కోకో కార్పెట్‌ను ఏర్పాటు చేసి అందులో వివిధ గడ్డి జాతులను పెంచుతారని, కానీ పనుల్లో నాణ్యత లేకపోవడంతో కోకో కార్పెట్ చిన్న వర్షానికే కొట్టుకుపోయిందన్నారు. తద్వారా సైడ్ వాల్ కోతకు గురవుతున్నదన్నారు. రోడ్డుపై నుంచి వర్షపు నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన కాలువలు కూడా నాసిరకంగా ఉండడంతో ఇప్పటికే కుండిపోతున్నాయన్నారు. నాణ్యతను పరిశీలించేందుకు సెంట్రల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో విచారణ చేపడతామన్నారు. రహదారి నిర్మాణం పనులను నాణ్యతను పరిశీలించి నివేదికలను సర్దిపై చేస్తూ ఇచ్చిన అధికారులపై కూడా విచారణ చేపడతామన్నారు. బొల్లవరం, నందికొట్కూరు రైతులు తమ పొలాలకు వెళ్లందుకు దారి లేక ఇబ్బందులకు గురవుతున్నారని, అప్రోచ్ రోడ్డు వేయించాలని 29వ వార్డు కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి కోరారు.

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదికలు కనుమరుగు

2024 జూలై 31వ తేదీన 'ఆంధ్రజ్యోతి'లో 'నెర్రల దారులు' శీర్షికన వచ్చిన కథనం ప్రచురితం కావడంతో రహదారి నిర్మాణ పనులలో నాణ్యతను పరిశీలించాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఆనాడు ఆదేశాలు ఇచ్చామని, ఇంత వరకు ఆ నివేదిక బయటకు రాకుండా కనుమరుగైందన్నారు. ఈ నిర్వాకం వెనుక ఎంత పెద్ద వారు ఉన్నా శిక్షణ పడాల్సిందేనన్నారు. ఆ విచారణ నివేదికను తనకు అందజేయాలని నేషనల్ హైవే పీడీ పద్మజను ఫోన్ మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు పలుచాని మహేశ్వర్‌రెడ్డి, ఖాతా రమేష్‌రెడ్డి, వేణుగోపాల్, ఆయిల్ రవి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అలుగు కోసం అలుపెరుగని పోరాటం..

- రాజకీయ పార్టీలు గళం విప్పాలి
- పాలకులు సీమపై వివక్ష వీడాలి
- రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి

కొత్తపల్లి, మే 31 (ఆంధ్రజ్యోతి): సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం కోసం గత తొమ్మిదేళ్లుగా సీమ రైతాంగం అలుపెరుగక పోరాడుతున్నదని, ఎప్పటికైనా పాలకులు ప్రజలకు తలొగ్గాల్సిందేనని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లి మండలంలోని సప్తనదుల సంగమేశ్వరంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షుడు వైఎన్ రెడ్డి అధ్యక్షతన సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాదు కేంద్రంగా పరిపాలన చేయకుండా అమరావతి కేంద్రంగా నిధులన్నీ కోస్తా ప్రాంతానికే ఖర్చు పెట్టడంతో రాష్ట్రం దివాలా తీసే పరిస్థితిని పాలకులు తీసుకొచ్చారని ఆరోపించారు. ఏపీ అంటే అమరావతి, పోలవరం అని ఒకరు, మూడు రాజధానులు అని ఒకరు తమ స్వార్థ, రాజకీయ, ఆర్థిక సామ్రాజ్యాలను నిర్మించుకోవడానికే ప్రయత్నించారే తప్ప వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఏ మాత్రం చిత్తశుద్ధితో ప్రయత్నించలేదని అన్నారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీరు ఇస్తామని, అందుకు తగ్గట్టుగా బ్లూప్రింట్ తయారు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ దగ్గర ఉన్న ఆ బ్లూ ప్రింట్ ద్వారా ఏ విధంగా నీళ్ల ఇచ్చేదీ రాయలసీమ సమాజానికి చూపాలని డిమాండ్ చేశారు. సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం కోసం ఇన్నేళ్లుగా సీమ రైతాంగం ఉద్యమిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. అలుగు కోసం తాము అలుపెరుగకుండా పోరాడతామని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు కోసం వేలాది భూములను త్యాగం చేసిన నిర్వాసితుల్లో ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి నాలుగు దశాబ్దాలైనా నేటికి ఉద్యోగాలు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. పట్టిసీమ పూర్తి చేసి రాయలసీమకు నీళ్ల ఇస్తామని చెప్పిన పాలకులు అది మరిచి నేడు గోదావరి, బానకచర్ల అంటూ మరో కొత్త నాటకానికి తెరలేపి మరోసారి రాయలసీమ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు లేవంటున్న పాలకులు అమరావతి ప్రాంతంలో ఐకానిక్ టవర్ల కోసం వేలాది కోట్లు ఖర్చు పెడుతున్నారని అన్నారు. ఇది రాయలసీమ ప్రాంతం పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనం కాదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.1500 కోట్లు ఖర్చు పెడితే పది లక్షల ఎకరాలకు నీరందించవచ్చని, తద్వారా పదివేల కోట్ల వ్యవసాయ ఉత్పాదన జరుగుతుందని ప్రభుత్వానికి తెలిపినా ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడం లేదని విమర్శించారు. పాలకులు అధికార మత్తులో ఉంటున్నారని, రాయలసీమ పట్ల నిరంకుశ వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న కాలంలో ప్రతి పల్లె- ప్రతి గడప తిరిగి ప్రభుత్వ తీరును ప్రజలకు తెలుపుతామన్నారు. సభలో బాలవుశేని, అనంతపురం రామాంజనేయులు నేతృత్వంలో కళాకారుల బృందం పాటలు పాడారు. ఈ సభకు హిందూపురం చైతన్య సొసైటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, సామాజిక రాయలసీమ వేదిక కన్వీనర్ డా.నాగన్న, విరసం నాయకులు వరలక్ష్మి, పాణి, అనంతపురం ఓపీడీఆర్ రామ్‌కుమార్, భారతీయ కిసాన్ సంఘ్ కడప జిల్లా నాయకులు వెల్లాల సహదేవరెడ్డి, సీపీఎం రాజశేఖర్, మహిళా హక్కుల వేదిక నాయకురాలు మణెమ్మ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు రామకృష్ణారెడ్డి, జానోజాగో నాయకులు మహబూబ్ బాషా, యాగంటీ బసవేశ్వర రైతు సంఘం నాయకులు ఎంసీ కొండారెడ్డి, కేసీ కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు బెక్కం రామసుబ్బారెడ్డి, ఆదోని అభివృద్ధి వేదిక కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, పందికోన రిజర్వాయర్ సాధన సమితి నాయకులు శేషాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంగమేశ్వరంలో మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

పింఛన్‌తో ఆర్థిక భరోసా: మంత్రి ఫరూక్



నంద్యాలలో పింఛన్ పంపిణీ చేస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్

నంద్యాల రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): పింఛన్‌తో లబ్ధిదారులకు ఆర్థిక భరోసా లభిస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. పట్టణంలోని 10వ వార్డులో జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను శనివారం పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పింఛన్‌ను రూ.4 వేలకు పెంచడంతో లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారన్నారు. మంచానికే పరిమిత మైనవారికి రూ.15వేలు పంపిణీ చేస్తోందని అన్నారు. ఉద్యోగులకు ప్రతి నెలా వచ్చే జీతంలాగానే లబ్ధిదారులకు సక్రమంగా పింఛన్ అందుతోందని అన్నారు. పింఛన్ పంపిణీలో నిర్మాణాత్మకమైన కార్యాచరణను అవలంభిస్తూ సీఎం చంద్రబాబు కీర్తి పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వెంకటదాసు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవింద్ నాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మునియార్ ఖలీల్, 10వ వార్డు నాయకులు ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

సున్నిపెంట ఆస్పత్రి తనిఖీ



ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే బుడ్డా

నంద్యాల హాస్పిటల్, మే 31 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం నియోజక వర్గంలోని సున్నిపెంట సీహెచ్‌సీని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వార్డులు, వైద్యసేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. ఆస్పత్రిలో ప్రస్తుతం ఆరుగురు వైద్యులకుగాను ముగ్గురు మాత్రమే పనిచేస్తున్నారని, మరో మూడు వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సున్నిపెంటలో కొన్నేళ్ల క్రితం నిర్మించిన ఆస్పత్రి భవనం నిరుపయోగంగా ఉందని, కొవిడ్ సమయంలో మాత్రమే ఆ భవనాన్ని ఉపయోగించారని ప్రస్తుతం ఆ భవనాన్ని ఉపయోగంలోకి తెచ్చి సిబ్బందిని ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. సున్నిపెంట జిల్లా కేంద్రానికి సుదూరంగా ఉండటంతో వైద్యులు, సిబ్బంది పనిచేయడానికి ఆసక్తి చూపడంలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో నంద్యాల డీసీహెచ్ఎస్ డాక్టర్ లలిత, శ్రీశైలం బీజేపీ నాయకురాలు మోమిన్ షబానా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలంలో యోగాంధ్ర

- ఆరోగ్యం-ఆధ్యాత్మిక సాధనకు యోగ
- కలెక్టర్ రాజకుమారి



యోగా శిక్షకులతో కలెక్టర్, ఎమ్మెల్యే, జేసీ, ఆలయ ఈవో

నంద్యాల కల్చరల్, మే 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీశైలంలోని గంగాధర మండపం నుంచి నంది సర్కిల్ వరకు 1500 మందితో ఓ కార్యక్రమాన్ని కలెక్టర్ రాజకుమారి, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జేసీ విష్ణుచరణ్, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు బాలసుబ్రహ్మణ్యంచే యోగాను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంస్కృతి పండితుడు డా. దివి హయగ్రీవాచార్యులు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సంప్రదాయ నృత్యంతో యోగా కార్యక్రమాన్ని కళాకారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మే21 నుంచి జూన్ 21 వతేదీ వరకు నెలరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చకులు, శివసేవకులు, స్థానిక చెంచు గిరిజనులు, యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.



యోగాలో పాల్గొన్న సాధకులు

తుంగభద్ర తీరం

సాహిత్యం



నెర్రెల సీమ బతుకు కవిత్వం

- ప్రగతి పక్షాన నిలిచేదే అక్షరమని చాటే నిబద్ధత
- పలు ప్రక్రియల్లో తనదైన ముద్ర వేసిన జంధ్యాల రఘుబాబు

కర్నూలు కల్చరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): సీమలో వర్షాభావం శాశ్వతం. కరువు నిత్య సత్యం. 'అసలే రాని వర్షాన్ని/పొమ్మనవద్దు పాపా...బాబూ' అంటూ జంధ్యాల రఘుబాబు తన ఈ పుస్తకంలో 'రెయిన్ రెయిన్ డోంట్ గో' అనే కవితలో చెబుతారు. 'నీరెండి, నోరెండి, గుండె తడి లేక కన్నీరెండి/ మా బతుకులను ఎలాగైనా బతికించుకోవాలని వడివడిగా రాయిలాంటి గుండెతో ఊరెళ్లి పోతున్నది... అనే మరో కవితలో వలస బాట పడుతున్న పల్లెల జీవన స్థితిని వివరిస్తారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా మారని రాయలసీమ ప్రాంత పరిస్థితులను వివరిస్తూ తన కవితల ద్వారా ప్రజా చైతన్యం తీసుకువస్తున్నారు. రఘుబాబు నిత్య సాహితీ సేద్యకాడు, అక్షర ప్రేమికుడు. కర్నూలులో ఉంటూ బీమా సంస్థలో అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రవృత్తి రీత్యా కవిగా, విమర్శకునిగా, అనువాదకుడిగా, సమకాలీన సామాజిక రాజకీయ పరిస్థితులకు అన్వయిస్తూ వ్యాసకర్తగా బహుముఖ రూపాల్లో రాణిస్తున్నారు. ఆయన కలం నుంచి జాలువారిన కవిత్వమే 'నెర్రెలు'. అంతకు ముందు ఆయన అద్దంలో బొమ్మలు, పెట్టుడు రెక్కలు వంటి కథా సంపుటాలు, సైరా మా బళ్లారి పాటల పుస్తకం, ఔనా, చురక సంహిత పేర్లతో వ్యంగ వ్యాసాలు 500 పైగా రచించారు. సీమ కరువు వెతలు, పాలకుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించేతత్వం, ప్రజల్లో సమస్యల పట్ల చైతన్యం నింపే కవితలు జంధ్యాల రాసిన నెర్రెలు కవితా సంపుటిలో చూడగలం. తాను పుట్టి పెరిగిన నేలతల్లి పట్ల ప్రేమ, నీటి తడిని అందుకోలేని అన్యాయాల పట్ల ఆవేదన, పీడితుల గురించి నిరంతరం తపిస్తూ, ఆగ్రహిస్తూ, ఆవేశంతో రాసిన 5 పాటలు, 25 కవితలు, ఉద్యమ చైతన్యాన్ని నింపి తిరుగుబాటు బావుటాను ఎగురవేసేలాగా నెర్రెలు కవితా సంపుటిలోని కవిత్వం ఉందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రముఖ కవి అన్వేషి, రాయలసీమ అభివృద్ధి నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, సీనియర్ జర్నలిస్టు పట్నాయకుని వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు నెర్రెలు కవితా సంపుటిలోని కవిత్వ వైశిష్ట్యాన్ని తమ ముందుమాట ద్వారా తెలియజేశారు.

జంధ్యాల రఘుబాబు ఎవరి మెప్పు కోసమో కవిత్వం రాయలేదు. తాను చూసిన, విన్న, సమకాలీన సమస్యల గురించి అప్పటికప్పుడు స్పందించిన రాసినవే ఈ కవితలన్నీ. రాయలసీమ అభివృద్ధిని కాంక్షిస్తూ రెండు వామపక్ష పార్టీలు చేసిన బస్సుయాత్ర సందర్భంగా రాయబడిన కవితలే నెర్రెలు. నేను తిరుగుబాటును, ప్రశ్నను, పోరాటాన్ని, ఆరాటాన్ని, ఆవేదనను, ఆవేశాన్ని అంటూ ఈ నెర్రెలు కవితా సంపుటి ద్వారా కవి పీడితుల పక్షమని నిర్ధారించారు. పాలకుల పట్ల ఆగ్రహంతో, పీడితుల పట్ల ఆదరణతో దేహమంతా ఆకుపచ్చ ప్రకృతిని నింపుకున్న మనిషి కావాలిప్పుడు అంటారు ఆయన. వేల సంవత్సరాలుగా రాజ్యమేలిన పాలకుల నిర్లక్ష్యానికి గుర్తై స్పష్టంగా ప్రాంతాల మధ్య అభివృద్ధిలో తేడాలు స్పష్టంగా కనబడతుంటే 'సంజాయిషీలు కాదు/ సత్కార్యాలు కావాలంటున్నాం...మాటలతో కడుపులు నిండవు/మాక్కావాల్సింది మాకివ్వమనే జ్ఞానం నేడు మాకొచ్చింది/బక్కచిక్కి చావడం కంటే/బద్దలు కొట్టి బతకడం ఎట్లో మాకెరుకైతాందిప్పుడు ' అని 'వేరుపడం..కానీ' అనే కవితలో చెబుతారు. తరాలుగా ఎండిన మా చేలన్నీ మూడు రుతువుల్లో కూడా నెర్రెలు ప్రసరిస్తూనే ఉన్నాయని చెబుతూ 'మా జీవితాల్లో నిరాశల్ని నింపుకునే ధాన్యాగారాలు, ఖజానాలు ఈ నెర్రెలు' అంటారు రఘుబాబు.

'ప్రాజెక్టుల జలకళలు/నాకు పచ్చదనం కావాలి/ కూలీల వలసలుల ఆగాలి/సీమ రైతు గుండెమీద చేయి వేసుకొని హాయిగా నిద్రపోవాలి' అనే తన ఆకాంక్షను పాటలు/కవిత్వం ద్వారా ఆలోచింపజేసే కవిత్వమే ఇది. ఈ పుస్తకం వామపక్ష యోధుడు, సమగ్ర రాయలసీమ నీటి ప్రాజెక్టుల విశ్లేషకుడు, రాజకీయ అర్థశాస్త్ర అధ్యాపకుడు టి. నరసింహయ్యకు అంకితం ఇవ్వడం అభినందనీయం. ఈ పుస్తకం అన్ని ప్రముఖ పుస్తక విక్రయశాలల్లో లభిస్తుంది.



- ఎన్. నాగమణి,
ఎమ్మిగనూరు.

సాహిత్యమే సర్వస్వమైన పార్వతీదేవి

అక్షరమే ఆయుధమని భావించి ఆమె ఉన్నత చదువులు చదివారు. సాహిత్య భాషను లోతుగా తెలుసుకోడానికి అనేక పుస్తకాలను అధ్యయనం చేశారు. మాతృభాష ఔన్నత్యాన్ని పరిరక్షించాలనే తపనతో ఆమె తన కలాన్ని సృజనాత్మకంగా వినియోగించారు. విద్యార్థులను భాషోద్యమ బాట పట్టించారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం స్థాపనలో ప్రముఖ భూమిక పోషిస్తున్నారు. ఆమె కర్నూలుకు చెందిన డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి.

-కర్నూలు కల్చరల్,
(ఆంధ్రజ్యోతి)



శ్రీశైల దేవస్థానంలో ప్రవచనకర్తగా ప్రశంసాపత్రం అందుకుంటున్న పార్వతీదేవి

- తెలుగు భాషా ఉద్యమానికి విశేష సేవలు
- నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం స్థాపనలో ప్రముఖ పాత్ర
- ప్రవచన బోధన, సాహిత్య శోధన, సామాజిక సేవల్లో 35 ఏళ్లుగా ప్రస్థానం



రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ చేతుల మీదుగా సత్కారం అందుకుంటున్న దండెబోయిన పార్వతీదేవి

వృత్తిరీత్యా డైట్ కళాశాల అధ్యాపకురాలైన దండెబోయిన పార్వతీ దేవి ప్రవృత్తి రీత్యా రచయిత్రిగా, మాతృభాష పరిరక్షకురాలిగా, ప్రవచన బోధకురాలిగా, సామాజిక సేవకురాలిగా రాణిస్తున్నారు. మారు మూల పల్లెలో సామాన్య వ్యవసాయ కుటుంబంలో పుట్టిన తనకు చదువుపట్ల ఉన్న మమకారమే ఈ స్థాయికి ఎదిగేలా చేసిందని ఆమె అంటారు.

బాల్యం.. విద్యాభ్యాసం.. కుటుంబ నేపథ్యం..

ప్రకాశం జిల్లా రాచర్ల మండలంలోని పోతంశెట్టిపల్లె గ్రామానికి చెందిన దండెబోయిన పోపులమ్మ, బాలరంగయ్య దంపతులకు 1966 ఏప్రిల్ 18న పార్వతీదేవి జన్మించారు. ఉపాధ్యాయుడైన బాలరంగయ్య చెక్కభజనలు, హరికథలు, బుర్రకథలు అంటే ఎంతో ఆసక్తి చూపేవారు. అనేక నాటకాలు రూపొందించి ప్రదర్శించేవారు. వాటిలో చిన్న చిన్న వేషాలు కూడా బాల్యంలో పార్వతితో ఆయన వేయించేవారు. అలా కళారంగంలో ఆమెకు బాల్యం నుంచి ఆసక్తి పెరిగింది. 10వ తరగతి శిరివెళ్లలో, ఇంటర్, డిగ్రీ కర్నూలు కేవీఆర్ కళాశాల్లో చదువుకున్నారు. డిగ్రీలో తెలుగు ప్రత్యేక సబ్జెక్టుగా తీసుకొన్నారు. అక్కడ అధ్యాపకులు పుల్లమాంబ, వెంకటేశ్వరమ్మల బోధన ఎంతో ప్రభావితం చేసింది. అనంతరం తిరుపతి ఎస్వీయూలో ఎంఏ తెలుగు, అక్కడే జక్కంపూడి మునిరత్నం పర్యవేక్షణలో పీహెచ్‌డీ, తర్వాత ఎంఎడ్ పూర్తి చేశారు.

మలుపు తిప్పిన వివాహం, ఉద్యోగ జీవితం...

ఉన్నత చదువు పూర్తయ్యాక నెల్లూరు జిల్లా సీతారామపురం మండలం నారాయణమ్మ పేట వాసి లక్ష్మయ్యతో 1990 ఫిబ్రవరి 14న వివాహమైంది. 1991లో ఎస్‌జీటీగా హసేనాపురం గ్రామంలోని పాఠశాలలో పార్వతీదేవి ఉద్యోగ ప్రస్థానం ఆరంభమైంది. 1995లో గురుకుల విద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేషన్ టీచర్‌గా చేస్తూనే, అక్కడే 2011 జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యారు. జూపాడుబంగ్లా, కోవెలకుంట్ల, కర్నూలు గురుకులాల్లో పనిచేశారు. అనంతరం 2011లో డిగ్రీ కళాశాల అధ్యాపకురాలిగా పదోన్నతి పొంది మదనపల్లె డిగ్రీ కళాశాల, సిల్వర్‌జూబ్లీ కళాశాల, కేవీఆర్ కళాశాలల్లో పనిచేస్తూ ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నత విద్యా అధ్యయన కేంద్రం (ప్రభుత్వ బీఎడ్ కళాశాల)లో అధ్యాపకురాలిగా కొనసాగుతున్నారు.



- సాహిత్యంలో తనదైన అడుగు జాడలు...

పార్వతీదేవి భాస్కర రామాయణంలోని స్త్రీ పాత్రలు - సమీక్ష, శ్రీమద్రామాయణ గానామృతం (గేయ రచన), పద్య స్ఫురణ(పద్య రచన), సూక్తిసుధ (రేడియో వ్యాసాలు), భావ వీచికలు రెండు సంపుటాలు (వ్యాస సంపుటి), పద్య స్ఫురణ (పద్యకావ్యం), బ్రహ్మగుండం చరిత్ర (ఆలయ చరిత్ర), కోడూరి కౌసల్యాదేవి రచనలపై సద్విమర్శ (విశ్లేషణ పుస్తకం), తెలుగు ఊసులు (కవితా సంపుటి) తదితర పుస్తకాలు రాశారు. సుందరకాండ (గేయాల సీడీ) మొదలైనవి రాశారు.

- తెలుగు భాషా పరిరక్షణ ఉద్యమంలో...

మాతృభాషలో బోధన జరగాలని, కార్యాలయాల్లో మాతృభాషను వినియోగించాలని తెలుగు భాషా వికాస ఉద్యమం సంస్థలో చేరి అనేక చైతన్య కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులతో చర్చాగోష్ఠులు, ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు.

- నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘంలో కీలక భూమిక...

మహిళలు చదువుకొని సమాజంలో తమదైన పాత్ర పోషించినప్పుడే ఆ కుటుంబం, ఆ సమాజం బాగుంటుందని నమ్మిన డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) స్థాపనలో కీలక భూమిక పోషించారు. నరసం ద్వారా కొత్త రచయిత్రుల పుస్తకాలను వెలుగులోకి తీసుకువస్తున్నారు.



గిడుగు పురస్కారం అందుకుంటూ..



పార్వతీదేవి రాసిన సాహిత్య పుస్తకాలు

ప్రతిభకు పురస్కారాలు ఎన్నో...

2008లో ఉగాది పురస్కారం, 2009లో ఉగాది కవిసమ్మేళన సత్కారం, విశిష్ట మహిళా పురస్కారం, శ్రీకృష్ణదేవరాయల 500 పట్టాభిషేక పురస్కారం, 2010లో ఉత్తమ అధ్యాపక పురస్కారం, 2012లో 4వ ప్రపంచ తెలుగు మహాసభల పురస్కారం, 2013లో తానా పురస్కారం, 2015లో తెలుగు కళా సమితి పురస్కారం, 2016లో ఉత్తమ రచయిత్రుల పురస్కారం, ఉత్తమ సేవా పురస్కారం, తిరుపతి పద్మావతి మహిళా కళాశాలచే ఉత్తమ వక్తగా పురస్కారం, 2017లో లయన్స్ క్లబ్‌చే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, గాడిచర్ల విశిష్ట మహిళా పురస్కారం, తెలంగాణ ప్రపంచ మహా సభల ప్రశంసాపత్రం, 2019 నుంచీ 2022 వరకు శ్రీశైల దేవస్థానంలో ఉత్తమ ప్రవచన కర్తగా పురస్కారం, 2022 వైజాగ్‌లో గిడుగు పురస్కారం

నేడు కంచి వర్సిటీలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌కే మనోహర్ రావు

కర్నూలు కల్చరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఖండేరి వీధిలోగల శంకరాచార్య మఠం (శంకర మఠం)లో ఆదివారం కంచి యూనివర్సిటీలో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్‌కే మనోహర్‌రావు తెలిపారు. శనివారం శంకర మఠంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమిళ నాడులోని కంచిలో కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా కొనసాగుతున్న చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం (కంచి యూనివర్శిటీ)లో 2025-26 విద్యాసంవత్సరానికి ఇంజనీరింగ్, ఆయుర్వేదం, మేనేజ్‌మెంట్, పీజీ కోర్సులలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు చేపడుతోందని తెలిపారు. కంచి యూనివర్శిటీ అధికారులే నేరుగా ప్రవేశాలకు ఇక్కడ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, వారి తల్లి దండ్రులు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి శంకర మఠంలో జరిగే స్పాట్ అడ్మిషన్లలో పాల్గొనవచ్చని తెలిపారు. , ఆయా కోర్సులు, ఫీజుల వివరాలు యూనివర్శిటీ అధికారులు తెలియజేస్తారని తెలిపారు. సమాఖ్య గౌరవ సలహాదారు కె. రంగనాథ శర్మ, కార్య నిర్వాహక కార్యదర్శి కళ్లే చంద్రశేఖర శర్మ, సభ్యులు హెచ్‌కే రాజశేఖర్ రావు, హరిహర నాథశర్మ, నర సింహారావు, మధుసూదన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సుస్థిర పత్తి ఉత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించండి

కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు అగ్రికల్చర్, మే 31 (ఆంధ్రజ్యోతి): పొలాల సారాన్ని పెంచి సుస్థిరమైన పత్తి అధికోత్పత్తి సాధించేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నేల ఆరోగ్య సంరక్షణ, పత్తిలో పంట రక్షణ యాజమాన్యం బుక్‌లెట్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే పత్తి సాగులో మొదటి స్థానంలో ఉన్న కర్నూలు జిల్లాలో రైతులకు పత్తి పంటలో అధిక ఉత్పత్తి, పంట రక్షణకు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ చేపట్టిన బెటర్ కాటన్ ప్రాజెక్టు కార్యక్రమం కోడుమూరు, దేవనకొండ మండలాల్లో అమలు చేస్తామన్నారు. దాదాపు 8,075 మంది రైతులతో ఈ కార్యక్రమం అమలు జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జేసీ డా.బి. నవ్య, డీఆర్వో వెంకటనారాయణమ్మ, వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి పాల్గొన్నారు.

సామాజిక సేవకు సిద్ధం కావాలి

- జేవీవీ వ్యవస్థాపకుడు డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి
- టీజీవీ క్షేత్రంలో ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు



మహమ్మద్‌మియాకు మెమెంటో అందజేస్తున్న అతిథులు

కర్నూలు కల్చరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవకు అందరూ సిద్ధం కావాలని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకుడు డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ప్రధానోపాధ్యాయుడు, టీజీవీ కళాక్షేత్రం ప్రధాన కార్యదర్శి, కళాకారుడు మహమ్మద్‌మియా పదవీ విరమణ సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో మహ్మద్ మియా జనవిజ్ఞాన వేదికలో దశాబ్దాలుగా పని చేశారని అన్నారు. అనంతరం ఉద్యోగులకు పదవీ విరమణ ఉన్నా, కళలకు ఉండదని, కళాకారులైన ఉద్యోగులు కళారంగంలో మరింత రాణించాలని మాజీ రాష్ట్ర మంత్రి కేఈ ప్రభాకర్ ఆకాంక్షించారు. రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆదర్శప్రాయంగా విద్యార్థులు బోధన చేయాలని అన్నారు. కథా రచయిత ఇనాయతుల్లా వ్యాఖ్యాతగా వ్యవహరించిన సబ్ కలెక్టర్ మల్లికార్జున, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, ప్రతిభ విద్యాసంస్థల అధినేత ఎం. అరుణాచలం రెడ్డి, కట్టమంచి విద్యాసంస్థల అధినేత కట్టమంచి జనార్దనరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు కేజీ గోవిందరెడ్డి, బీసీ సంఘాల నాయకుడు నక్కలమిట్ట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు టీజీవీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీకృష్ణ రాయబారం (పడకసీను) పౌరాణిక పద్య నాటకం ప్రదర్శన ఆకట్టుకుంది. కృష్ణుడిగా పి. దస్తగిరి, దుర్యోధనుడిగా చల్లా నవీన్‌కుమార్ నాయుడు, అర్జునుడిగా కె. బాలవెంకటేశ్వర్లు నటించారు. నాట్యాచార్యుడు కరీముల్లా శిష్యబృందం ప్రదర్శించిన జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి.



శ్రీకృష్ణ రాయబారం నాటకంలోని ఓ సన్నివేశం

కుట్టు జీవితంపై పట్టు

- కుట్టుశిక్షణపై ఆసక్తి
- ఉపాధికి బాటలు వేసుకుంటున్న మహిళలు
- బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ట్రైనింగ్
- జిల్లా వ్యాప్తంగా 23కేంద్రాల నిర్వహణ
- శిక్షణ అనంతరం కుట్టుమిషన్ అందజేత

నంద్యాల నూనెపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి) : కుట్టు పని నేర్చుకొని జీవితంపై పట్టు సాధిస్తున్నారు నేటి మహిళలు. వైసీపీ పాలనలో నిర్వీర్యంగా మారిన కార్పొరేషన్ల వ్యవస్థకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జీవం పోసింది. బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అర్హులైన మహిళలకు ఉచిత కుట్టుశిక్షణను అందించి శిక్షణ అనంతరం కుట్టుమిషన్‌ను అందజేసి తమ కాళ్లపై తాము నిలబడేలా చర్యలు తీసుకుంది. బీసీ కార్పొరేషన్ ద్వారా కమ్మ, రెడ్డి, కాపు, ఈబీసీ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ కులాలకు సంబంధించిన మహిళలకు ఈ అవకాశం కల్పించింది. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కేటాయించిన కేంద్రాల్లో మహిళలు అల్లికలు, కుట్టుమిషన్ శిక్షణను తీసుకుంటున్నారు. ఆధునిక ప్రపంచంలో వినూత్న వస్త్రధారణకు ప్రాధాన్యం పెరిగింది. చక్కటి నైపుణ్యంతో ఆకట్టుకోగలిగే డిజైన్లను రూపొందించినవారికి ఆదాయానికి కొదవలేదు. ఈ క్రమంలో బొటిక్స్ వంటి ఫ్యాషన్ వర్క్స్‌కు మార్కెట్లో బాగా డిమాండ్ పెరిగింది. స్వయం ఉపాధికి బాటలు వేసుకుంటున్నారు. ఆసక్తి ఉన్న బీసీ, ఆర్థికంగా వెనుకబడిన మహిళలు వార్డు, గ్రామ సచివాలయాలతోపాటు మండల పరిషత్ కార్యాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకొని శిక్షణ పొందుతున్నారు.



నంద్యాలలో ఉచిత కుట్టులో శిక్షణ పొందుతున్న మహిళలు



నంద్యాలలోని ఓ కేంద్రంలో అల్లికలు నేర్చుకుంటున్న మహిళలు

కలెక్టర్ పర్యవేక్షణలో..

బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ రాజకుమారి పర్యవేక్షణలో జిల్లాలో 25కేంద్రాలను ఎంపిక చేయగా వాటిలో 23కేంద్రాల్లో ఉచితంగా కుట్టుశిక్షణను నిర్వహిస్తున్నారు. మిగిలిన రెండు కేంద్రాల్లో కూడా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం జిల్లాకు 3,441 మందిని లక్ష్యంగా ఉచిత కుట్టు శిక్షణకు నిర్దేశించారు. 90రోజులపాటు నిర్వహించే ఈశిక్షణకు 75శాతం హాజరు తప్పనిసరిగా నిర్ణయించారు. ప్రతి కేంద్రానికి ఒక శిక్షకురాలు, ఒక ఆపరేటర్‌ను నియమించారు. శిక్షణ పూర్తయిన అనంతరం ప్రభుత్వం ఒక కుట్టుమిషన్‌ను ఉచితంగా అందజేయనుంది.



నంద్యాలలో శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాజకుమారి (ఫైల్)

90 రోజుల పాటు శిక్షణ



బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన మహిళలకు ప్రభుత్వం ఉచిత కుట్టుశిక్షణ అందిస్తోంది. 90రోజులపాటు శిక్షణ ఉంటుంది. శిక్షణలో 75శాతం హాజరు ఉన్న మహిళలకు ఉచితంగా ఒక కుట్టుమిషన్‌ను ప్రభుత్వం అందజేస్తుంది.

- జాకీర్‌హుసేన్,
ఉమ్మడి కర్నూలు జిల్లా ఈడీ, బీసీ కార్పొరేషన్

ఓ వైపు డీఎస్సీ.. మరోవైపు కుట్టు శిక్షణ



టీటీసీ పూర్తిచేసి డీఎస్సీకి సిద్ధపడుతున్నాను. కుట్టుపై ఆసక్తి ఉన్నప్పటికీ బయట నేర్చుకోవాలంటే రూ.10వేలకు పైగా ఖర్చవుతుంది. ప్రభుత్వం ఉచితంగా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడంతో మెలకువలు నేర్చుకుంటున్నాను.

- షేక్ కరిష్మా

కుటుంబానికి భరోసాగా..



బీఎస్సీ కంప్యూటర్స్ పూర్తిచేసి గృహిణిగా ఉంటున్నాను. ఖాళీగా ఉండకుండా కుట్టులో శిక్షణ తీసుకుంటున్నా. శిక్షణ అనంతరం బొటిక్స్ ఏర్పాటుచేసి కుటుంబానికి భరోసాగా నిలవాలన్నది లక్ష్యం. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ అభినందనీయం. - ఎం.భూలక్ష్మి

స్థిరమైన ఆదాయ మార్గం



ఇంటివద్దే ట్యూషన్ చెప్పుకుంటూ జీవిస్తున్నా. భర్తను కోల్పోవడంతో ఆర్థికంగా కుంగిపోయాం. స్థిరమైన ఆదాయం కోసం ఎంబ్రాయిడర్ నేర్చుకోవాలనుకున్న తరుణంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత కుట్టుశిక్షణ ఎంతగానో ఉపయోగపడనుంది.

- కవిత

11న పీసీసీ అధ్యక్షురాలి రాక

- వైఎస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయాలి
- కర్నూలు నగర అధ్యక్షుడు షేక్ జిలానీ బాషా


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు షేక్ జిలానీ బాషా

కర్నూలు అర్బన్, మే 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 11 జిల్లాలో పర్యటించనున్నారని ఆ పార్టీ నగర అధ్యక్షుడు షేక్ జిలానీ బాషా పిలుపునిచ్చారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయంత్రం 3 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగే కార్యకర్తల సమావేశం అనంతరం జిల్లాలోని నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, నగర కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకుల పార్టీ బలోపేతానికి షర్మిల దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో పర్యటనలో భాగంగా ఆమె కర్నూలు జిల్లాలో కూడా పర్యటించన్నుట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ పర్యటనలో ప్రధాన అంశాలపై చర్చిస్తారని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. బ్రతుకన్న, బజారన్న, ఎస్.ప్రమీల, లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖలో పలువురి పదవీ విరమణ


పదవీ విరమణ పొందిన వారితో కర్నూలు ఎస్పీ

కర్నూలు క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు శాఖలో శనివారం పలువురు పోలీసులు పదవీ విరమణ పొందారు. కర్నూలు డీపీవో ఏవో విజయకుమార్ నాయుడు, సీఐ సుగుణ కుమారి, సీసీఎస్ ఎస్ఐ రావూఫ్, ఎస్బీ ఎస్ఐ కొండయ్య, పీసీఆర్ ఎస్ఐలు ఉమాపతి, మహబూబ్ బాషా, ఆదోని తాలుకా ఎస్ఐ నారాయణలు ఈ పదవీ విరమణ పొందిన వారిలో ఉన్నారు. వీరందరినీ స్థానిక జిల్లా పోలీస్‌కార్యాలయంలో ఎస్పీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుశేన్‌పీరా పాల్గొన్నారు.

నంద్యాల టౌన్: నంద్యాల జిల్లాలో పదవీ విరమణ పొందిన పోలీసులను ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సన్మానించారు. శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో వారితో పాటు వారి కుటుంబ సభ్యులను సన్మానించి అనంతరం జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విరమణ అనంతరం ఆరోగ్యంపై శ్రద్ధ ఉంచాలన్నారు. నంద్యాల ట్రాఫిక్‌లో పని చేస్తున్న ఎస్సై లక్ష్మయ్య, నంద్యాల డీసీఆర్‌బీలో పని చేస్తున్న ఎస్సై శంకరరావు, రిజర్వ్‌డ్ హెడ్‌కానిస్టేబుల్ జగన్మోహన్‌రెడ్డి శనివారం పదవీ విరమణ పొందారు. ఏమైనా సమస్యలు ఉన్న తనకు తెలపాలని వారికి ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పదవీ విరమణ పొందిన పోలీసులతో నంద్యాల ఎస్పీ

సిద్ధేశ్వరం అలుగు నిర్మాణంలో నిర్లక్ష్యం

నంద్యాల రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): సిద్ధేశ్వరం అలుగు నిర్మించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు లక్ష్మీనరసింహయాదవ్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్న సిద్ధేశ్వరం ప్రాజెక్ట్ నిర్వహణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి అర్థమౌతున్నదన్నారు. ఈ సమావేశంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు జాకీర్‌హుసేన్, ఉపాధ్యక్షుడు పఠాన్‌అబుఖాన్, జాకీర్‌హుస్సేన్, బాలస్వామి, రజాక్‌వలి, చెన్నయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న లక్ష్మీనరసింహ యాదవ్

'డీసీఎంఎస్'ను బలోపేతం చేస్తాం

- చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్

కర్నూలు అగ్రికల్చర్, మే 31 (ఆంధ్రజ్యోతి): డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ మార్కెంటింగ్ సొసైటీ(డీసీఎంఎస్)ని బలోపేతం చేస్తామని చైర్మన్ నాగేశ్వరరావు అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా నియమిస్తూ వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ జారీచేసిన జీవో ఆర్‌టీ నెంబర్ 366 పత్రాలను శనివారం వై.నాగేశ్వరరావు యాదవ్‌కు మేనేజర్ రాజేష్ అందజేశారు. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ డీసీఎంఎస్ కేంద్రాలకు తప్పనిసరిగా ఎరువులను పూర్తిస్థాయిలో అందించి రైతులకు అందుబాటులో ఉంచుతామన్నారు. మార్క్‌ఫెడ్ సంస్థ నుంచి డీసీఎంఎస్‌కు రావాల్సిన బకాయిలను వసూలు చేస్తామన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతామని డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలకు ఎక్కడెక్కడ సొంత భవనాలు ఉన్నాయో?, విలువైన స్థలాలు ఎక్కడ ఉన్నాయో? గుర్తించి వాటిని రైతులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో డీసీఎంఎస్ నిర్వీర్యమైపోయిందని, ఎరువులు కూడా ఈసంస్థకు చెందిన కేంద్రాల ద్వారా అందించకుండా ఆనాటి పాలకులు నిర్లక్ష్యం చూపారని అన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో రైతుల ప్రయోజనాలే ముఖ్యంగా పని చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

50 మందికి కారుణ్య నియామకాలు

- జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

కర్నూలు కలెక్టరేట్, మే 31 (ఆంధ్రజ్యోతి): కారుణ్య నియామకాల కింద 50 మందికి జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు ఇస్తూ కలెక్టర్ పి. రంజిత్ బాషా అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కలెక్టర్ నియామక పత్రాలు అందజేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెట్‌లుగా ఐదుగురికి, పంచాయతీ సెక్రటరీ గ్రేడ్-4గా నలుగురికి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలుగా 9 మందికి, మహిళా పోలీసుగా ఒకరికి, రెవెన్యూ డిపార్టుమెంటులో జూనియర్ అసిస్టెంట్లుగా ఐదుగురికి, వివిధ డిపార్టుమెంట్లలో జూనియర్ అసిస్టెంట్లుగా 26 మందికి మొత్తం 50 మందికి ఆయన ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. వీరికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగ నియామక పత్రాలు అందజేసినందుకు కలెక్టర్ డీఆర్వో వెంకటనారాయణమ్మ, ఏవో విజయశ్రీలను కలెక్టర్ అభినందించారు.

శ్రీశైలానికి వచ్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు


స్పీకర్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

నంద్యాల ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలో భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి వార్ల దర్శనార్థం ఏపీ రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు శ్రీశైలం చేరుకున్నారు. అయ్యన్నపాత్రుడు, ప్రముఖ గాయకుడు మనోకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి స్వాగతం పలికారు.


ఆ ప్రాజెక్టుల్లో పని చేయం

5వ పేజీ తరువాయి

నైరుతి పవనాలు ముందుగానే రావడంతో డ్యాంకు జూన్‌లో వరద చేరే అవకాశాలు ఉన్నాయి. 2009 నాటి వరద వస్తే కరువు రైతుల ప్రాణనాడి అయిన శ్రీశైలం డ్యాం రక్షణ ఎలాసాధ్యం..?. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఈ ప్రాజెక్టు భద్రత పట్టదా..?. ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు కాలువ ద్వారా జిల్లాలో దాదాపు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. నంద్యాల, కడప జిల్లాకు ఎన్టీఆర్ తెలుగు గంగ కాలువ ద్వారా కృష్ణాజలాలు మళ్లించాలంటే వెలుగోడు జలాశయం ఎంతో కీలకం. టీజీపీ వెలుగోడు డివిజన్ పరిధిలో 17 ఏఈఈ పోస్టులు ఉంటే ఒక్క ఏఈఈ కూడా లేరు. 17 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎస్ఆర్‌బీసీ బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల డివిజన్లది దాదాపు ఇదే పరిస్థితి.

క్వాలిటీ కంట్రోల్ డివిజన్లు ఫుల్

క్వాలిటీ కంట్రోల్ (క్యూసీ) కర్నూలు డివిజన్‌లో 12 ఏఈఈ పోస్టులకు గాను 10 పోస్టులు భర్తీచేశారు. క్యూసీ నంద్యాల డివిజన్‌లో 12 పోస్టులకు గాను 9 పోస్టులు భర్తీ చేశారు. కర్నూలు ప్రాజెక్ట్ పరిధిలోకి వచ్చే అనంతపురం క్యూసీ డివిజన్‌లో 12 పోస్టులకు 11 పోస్టులు భర్తీ చేశారు. అంటే.. ఈ మూడు డివిజన్లలో 23 ఏఈఈ పోస్టులు ఉంటే.. 30 పోస్టులు భర్తీ చేశారు. ఇలాంటి డివిజన్లు చాలానే ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులు అంటున్నారు. జిల్లా, డివిజన్ కేంద్రాలకు దగ్గరగా ఉంటూ ఎలాంటి పనులు లేని డివిజన్లలో పోస్టింగ్‌ల కోసం పలువురు ఏఈఈలు ఆసక్తి చూపుతున్నారు. అంతేకాదు.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఏఈఈలకు డీఈఈలుగా పదోన్నతి ఇవ్వడంతో మెజార్టీగా ఖాళీలు ఏర్పడ్డాయి. ఆ ఖాళీలను తక్షణమే భర్తీ చేసి ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీటి పంపిణీకి చర్యలు చేపట్టాలని పలువురు పేర్కొంటున్నారు. లేదంటే.. లస్కర్లే ఇంజనీర్లుగా విధులు నిర్వర్తించక తప్పదని ఓ ఎస్ఈ పేర్కొనడం కొసమెరుపు.



- వివిధ ప్రాజెక్టు పరిధిలో ఏఈఈ పోస్టులు, ఖాళీలు వివరాలు

ప్రాజెక్టు/కాలువలు	డివిజన్లు	ఏఈఈ పోస్టులు	భర్తీ చేసినవి	ఖాళీలు
శ్రీశైలం డ్యాం	4	54	16	38
తెలుగుగంగ ప్రాజెక్టు	6	72	29	43
ఎస్సార్బీసీ సర్కిల్-1 నంద్యాల	7	96	69	27
ఎస్సార్బీసీ సర్కిల్-2 నంద్యాల	5	71	12	59
క్వాలిటీ సెల్	3	36	30	6
మొత్తం	**22**	**329**	**156**	**173**
కేసీ కెనాల్ డివిజన్	4	20	15	5
టీబీపీ ఎల్లెల్సీ డివిజన్	4	20	15	5
గురురాఘవేంద్ర ప్రాజెక్టు	3	12	2	10
ఎం కర్నూలు డివిజన్	5	18	10	8
మొత్తం	**38**	**399**	**198**	**201**

ప్రభుత్వానికి నివేదిక పంపాం

ఉమ్మడి ఇల్లాలో వివిధ ప్రాజెక్టు పరిధిలోని డివిజన్ల వారిగా ఏఈఈ పోస్టులు ఖాళీల వివరాలు ప్రభుత్వానికి పంపించాం. కీలకమైన శ్రీశైలం డ్యాం, ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు వెలుగోడు, ఆళ్లగడ్డ డివిజన్లలో ఏఈఈ పోస్టులు చాలా ఖాళీగా ఉన్నమాట నిజమే. బదిలీలలో ప్రభుత్వం వీటిని భర్తీ చేసే అవకాశం ఉంది.

- కబీర్‌బాషా, సీఈ, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రాజెక్ట్స్, కర్నూలు

సీమ ఐకాన్ హైకోర్టు బెంచ్

- కర్నూలు స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ప్రణాళిక
- తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్చలు
- ఓర్వకల్లు - లేపాక్షి ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి
- మంత్రి టీజీ భరత్



కర్నూలు, మే 31 (ఆంధ్రజ్యోతి): అమరావతి హైకోర్టు తరహాలో రాయలసీమ ఐకాన్‌గా కర్నూలు హైకోర్టు బెంచ్ భవనం నిర్మాణానికి సీఎం చంద్రబాబు సంకల్పిస్తున్నారని, అన్ని అనుమతులు ఇచ్చి త్వరలో బెంచ్ ప్రారంభిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. శనివారం స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడప మహానాడు దిగ్విజయం చేయడంతో జిల్లా నాయకులు బాగా కష్టపడ్డారని, నాయకులు సీఎం చంద్రబాబు, యువనేత, మంత్రి నారా లోకేశ్ అభినందించారని అన్నారు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి జూలై 2న విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. మొదట వారంలో మూడు రోజులు, ఆ తరువాత రోజువారి సర్వీసులు నడపడంతో పాటు దేశంలో షిర్డీ, చెన్నై, బెంగళూరు సహా వివిధ నగరాలకు సర్వీసులు ప్రారంభించేందుకు కేంద్ర విమానాయ శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. అమరావతిలో హైకోర్టు భవనం ఐకాన్ భవనంగా నిర్మాణం చేస్తున్నారని, అదే తరహాలో కర్నూలు హైకోర్టు బెంచ్ భవనం నిర్మాణానికి సీఎం చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ కసరత్తు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే జోహరాపురం, జగన్నాథగట్టు వంటి ప్రాంతాల్లో మూడు చోట్ల అవసరమైన భూమిని కలెక్టరు పి. రంజిత్‌బాషా గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కర్నూలు నగరం స్మార్ట్‌సిటీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఖేలో ఇండియా పథకం అమలు సహా నగరంలో రహదారులు, డ్రైన్లు నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. తుంగభద్ర నదిపై అవసరమైన చోట చెక్ డ్యాం నిర్మాణానికి అవకాశాలను పరిశీలిస్తామన్నారు.

ఆస్పత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తా

రాయలసీమ ప్రజల వైద్యం, ఆరోగ్యం హబ్‌గా ఉన్న కర్నూలు సర్వజన వైద్యశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని మంత్రి టీజీ భరత్ వివరించారు. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణాలు పూర్తి చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

త్వరలో జైరాజ్ ఇస్పాత్ ప్రారంభం

రాష్ట్ర విభజనం తరువాత సీఎం చంద్రబాబు ఓర్వకల్లు పారిశ్రామి హబ్‌గా ఏర్పాటు చేయడంతో పాటు 2018లో జైరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమకు శంకుస్థాపన చేశారని అన్నారు. వైసీపీ హయాంలో నిర్లక్ష్యం వల్ల నాలుగేళ్ల జాప్యం కావడంతో పాటు ఆ కంపెనీకి వివిధ కారణాలతో రూ.120 కోట్లు అదనం భారం పడిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ప్రోత్సాహం ఇవ్వడంతో పనులు పూర్తి చేసి.. విజయవంతంగా ట్రైల్ రన్ పూర్తి చేశారని అన్నారు.

క్రమశిక్షణతో వికసిత్ భారత్‌ను సాధించాలి

- కల్నల్ అలోక్ త్రిపాఠి
- 9వ ఆంధ్ర బాలికల ఎన్‌సీసీ బెటాలియన్ శిక్షణ ప్రారంభం


గౌరవ అభినందన అవార్డు అందుకుంటున్న రామకృష్ణారెడ్డి

నంద్యాల హాస్పిటల్, మే 31 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీసీ కేడెట్లు క్రమశిక్షణతో పని చేసి 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణానికి మార్గం సుగమమం చేయాలని కల్నల్ అలోక్ త్రిపాఠి అన్నారు. శనివారం నంద్యాలలోని రామకృష్ణ అటానమస్ డిగ్రీ, పీజీ కళాశాలలో 9వ ఆంధ్ర బాలికల ఎన్‌సీసీ బెటాలియన్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలలో పది రోజులపాటు శిబిరం నిర్వహణకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసిన డా. రామకృష్ణారెడ్డిని అభినందించారు. ఈ శిక్షణా శిబిరంలో ఎన్‌సీసీ కేడెట్లు వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ హైజెనింగ్, యోగా గెస్ట్ లెక్చర్స్, ఫైరింగ్, డ్రిల్, స్పోర్ట్స్ యూనిటి పర్సనాలిటీ డెవలప్‌మెంట్, తల్‌సైనిక్ క్యాంప్ (టీఎస్‌సీ), రిపబ్లిక్‌డే పెరేడ్ (ఆర్డీసీ) సెలెక్షన్స్ తదితర అంశాలు ఉంటాయన్నారు. మంచి అలవాట్లతో, వ్యక్తిత్వంతో ఎదిగినపుడు దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. డా. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ శిబిరానికి 600 మంది కేడెట్స్ హాజరయ్యారని, ఈ శిబిర నిర్వహణకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చామన్నారు. అనంతరం కర్నూలు ఎన్‌సీసీ గ్రూప్ హెడ్ క్వార్టర్స్ డా. రామకృష్ణారెడ్డికి గౌరవ అభినందన అవార్డును కల్నల్ అలోక్ త్రిపాఠి అందజేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం కల్నల్ అలోక్‌త్రిపాఠి, కల్నల్ జోబి ఫిలిఫ్, లెఫ్టినెంట్ కల్నల్ శ్రీప్రియలను మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్లు డా. లలితా సరస్వతి, కమల్‌ఖాన్, లక్ష్మీదుర్గ, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మొదటికొచ్చిన శ్మశాన స్థల వివాదం

- రోడ్డుపై బైఠాయించిన దళితులు
- అడ్డుకున్న బీసీ వర్గాలు ధర్నాను విరమింపజేసిన పోలీసులు


చెట్నహళ్లి గ్రామంలో రోడ్డుపై ధర్నా చేస్తున్న దళితులు

మంత్రాలయం, మే 31 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో శ్మశాన స్థల వివాదం మళ్లీ మొదటికొచ్చింది. గత మూడు నెలలుగా కొనసాగుతున్న ఈ వివాదం శనివారం ఘర్షణకు దారి తీసింది. దళితులు తమ ఇళ్ల ముందు గోతులు తీసి మృతదేహాలను పూడుస్తున్నారని, వారు హైవే రోడ్డుపై బైఠాయించారు. దీంతో మంత్రాలయానికి వచ్చే వాహనాలు ఆగిపోయాయి. మంత్రాలయం సీఐ రామాంజులు, మాధవరం ఎస్ఐ విజయకుమార్ తమ సిబ్బందితో అక్కడికి వచ్చి ధర్నాను విరమింపజేశారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తహసీల్దార్ ఎస్. రవి, ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రలతో మాట్లాడి సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో దళితులు ధర్నా విరమించారు. శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కురువ రామన్న అంత్యక్రియల తర్వాత కొందరు దళితుల ఇండ్లపై దాడులకు సిద్ధమయ్యారు. రోడ్డు పక్కన దళితుల ఇళ్ల ముందు భక్తులు పార్కింగ్ చేసిన కారు అద్దాలను బీసీ వర్గాలు ధ్వంసం చేయడంతో దళితులు మంత్రాలయం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. గ్రామంలోని అన్ని కులాలవారు ఏకమై తమ ఇండ్లపై దౌర్జన్యానికి వచ్చారని, భద్రత కల్పించాలన్నారు. గత మూడు నెలలుగా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ వివాదం ముదురుతున్నదని, వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి శ్మశానానికి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.

ఓపీ రోగులకు ఆధార్ తప్పనిసరి

- రేపు రెండో ప్రధాన గేటు ప్రారంభం
- కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు



కర్నూలు హాస్పిటల్, మే 31 (ఆంధ్రజ్యోతి): పెద్దాసుపత్రికి ఓపీ కోసం వచ్చే రోగులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తెచ్చుకోవాలని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.కే. వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం మధ్యాహ్నం సూపరింటెండెంట్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రోగులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఐడీ కార్డు ఆధార్ లింక్‌తో ఇస్తామన్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంటు కార్డు ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేకమైన డిజిటల్ ఐడీ అన్నారు. యూనివర్సల్ హెల్త్ ఐడీ కార్డు ద్వారా ఒకసారి ఓపీని ఆధార్ మొబైల్‌తో లింక్ చేసుకుంటే దేశంలో ఎక్కడైనా ఏ రాష్ట్రంలోనైనా రోగికి సంబంధించి ఆరోగ్య వివరాలు, రిపోర్టులు ఉంటాయన్నారు. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు సోమవారం ఆసుపత్రిలో రెండో ప్రధాన ద్వారాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ గేటు ముందు ఎవరూ వ్యాపారాలు ఏర్పాటు చేసుకోరాదని, గేట్ ఎదుట ఆటోలు నిలుపరాదని అన్నారు. పార్కింగ్ కోసం స్థలాలను గుర్తించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్‌గా డాక్టర్ మహేశ్వర్ ప్రసాద్


బాధ్యతలు స్వీకరిస్తున్న మహేశ్వర్ ప్రసాద్

కర్నూలు హాస్పిటల్, మే 31 (ఆంధ్రజ్యోతి): దైవందిన్నె పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.ఎన్. మహేశ్వర్ ప్రసాద్ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) జిల్లా కోఆర్డినేటర్ ఎన్‌సీడీ నోడల్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. శనివారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో డా.పి. శాంతికళకు జాయినింగ్ రిపోర్టు అందజేసి ఆయన విధుల్లో చేరారు.

డిపాజిట్ తిరిగి ఇవ్వం




మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, పాల్గొన్న కౌన్సిలర్లు, సిబ్బంది

- మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా
- మూడు నెలలైనా ప్రారంభంకాని పనులు
- పలువురు కౌన్సిలర్ల ఆవేదన
- మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

నంద్యాల టౌన్, మే 31(ఆంధ్రజ్యోతి): రోడ్ల నిర్మాణానికి టెండర్ వేసిన కడపకు చెందిన సంస్థలు రద్దు చేసుకోవడంతో కట్టిన డిపాజిట్ మొత్తాన్ని తిరిగి ఇవ్వడం జరగదని మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా తెలిపారు. శనివారం స్థానిక పురపాలక సమావేశ భవనంలో పురపాలక ఇన్‌చార్జి కమిషనర్ వెంకటదాస్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ముందుగా అజెండాలో 15 తీర్మానాలను ప్రవేశపెట్టి వాటికి ఆమోదం తెలిపారు. ఇందులో కొన్నింటికి కౌన్సిలర్లు అభ్యంతరం తెలిపారు. వాటికి చైర్‌పర్సన్ సమాధానం చెబుతూ సమావేశాన్ని ముందుకు తీసుకెళ్లారు. పట్టణంలోని పలు వార్డుల్లో మూడు నెలల కిందట రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి మంత్రి ఎన్ఎండీ ఫరూక్ శంకుస్థాపన చేశారు. కానీ పట్టణంలో ఒక్కటి రెండు చోట్ల మినహా ఎక్కడా కూడా పనులు ప్రారంభం కాలేదని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ నుంచి పురపాలక సంఘానికి రూ.3కోట్లు వచ్చాయని వాటిని పలు వార్డుల్లో రోడ్ల, డ్రైన్లు ఉపయోగించాలని తీర్మానించారు. పార్కుల్లో నూతనంగా 15 మంది సిబ్బంది నియమించాలని, పూడిక తీయడానికి, కాల్వలు శుభ్రం చేయడానికి పలు వార్డులకు సంబంధించి సాధారణ నిధులు నుంచి కేటాయించారు. కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ గతంలో టెండర్‌వేసి పనులు చేయకుండా వెళ్లిన వారికి మళ్లీ తిరిగి నూతన టెండర్లు ఇవ్వద్దని, వారిని బ్లాక్‌లిస్టులో పెట్టాలని కోరారు. మూడో వార్డు కౌన్సిలర్ సాదిక్ మార్కెట్లో భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటిని స్థానికులే బాగుచేయించుకున్నా వారికి ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని అన్నారు. వైఎస్సార్ నగర్‌లో కబ్జాకు గురైన స్థలాలను గుర్తించిన ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని 38వ వార్డు కౌన్సిలర్ సావిత్రమ్మ ప్రశ్నించారు. ఇందుకు డీఈ సమాధానం చెబుతూ తహసీల్దార్‌కు చెప్పాం ఇంకా వారికి కూడా నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. పారిశుధ్యం విభాగంపై కౌన్సిలర్లు ఆసహనం వ్యక్తం చేశారు. ఏ వార్డులో కూడా ఫాగింగ్, కాల్వల శుభ్రం కానీ సరిగా చేయడం లేదని కేవలం సంతకాలు చేయించుకుని వెళ్తున్నారన్నారు. దోమలు ఎక్కువ లేవని పారిశుధ్య విభాగం సూపర్‌వైజర్ సమాధానమిచ్చారు. ఆర్‌వో వెంకటరెడ్డి, డీఈ శ్రీనివాసరెడ్డి, పట్టణప్రణాళిక విభాగం సిబ్బంది, సర్వేయర్లు, ఏఈలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలి'

నంద్యాల ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు అక్రమంగా వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఆర్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆసంఘం నాయకులు డీఐఈవో శంకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలోని పలు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం ఎంసెట్, నీట్, జేఈఈ, ఒలంపియాడ్, సీబీఎస్ఈ అంటూ అనుమతి లేకున్నా ఇష్టానుసారంగా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇంటర్ బోర్డు నిర్దేశించిన సమ యం కాకుండా వారి ఇష్టానుసారంగా ఉదయం 8గంటల నుంచి రాత్రి 7గంటల వరకు కళాశాలలు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని అన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను గుర్తించి వాటి గుర్తింపు రద్దుచేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్, సాయి, జోసఫ్, రాజేశ్, రోహిత్, యశ్వంత్ పాల్గొన్నారు.

'ఉపాధి' వేతనాలు వెంటనే చెల్లించాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

మిడుతూరు, మే 31(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలను వెంటనే చెల్లించాలని వామపక్షాలు ఎంసీపీఐ(యూ) జిల్లా కన్వీనర్ లాజరస్, సీపీఐ (ఎంఎల్ లిబరేషన్ పార్టీ) జిల్లా నాయకుడు వెంటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పీరుసాహేబ్‌పేట గ్రామంలోని ఉపాధి పనులను వారు పరిశీలించి మాట్లాడారు. ఉపాధి కూలీలకు చెందిన 7వారాల వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని, ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని కోరారు. ఉపాధి కూలీలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై కూలీలకు వివరించారు. నాయకులు శ్రీనివాసులు, మద్రిస్వామి, స్వామన్న ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వెలుగు మాత ఉత్సవం



వెలుగోడులో ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

వెలుగోడు, మే 31(ఆంధ్రజ్యోతి): పట్టణంలో వెలుగుమాత ఉత్సవాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వెలుగుమాత పుణ్యక్షేత్రంగా పిలువబడే ఈక్షేత్రంలో ఇరవైవ మహాసభలను శుక్ర, శనివారాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా వెలుగుమాత విగ్రహాన్ని గ్రామోత్సవం చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఫాదర్లు సతీష్, రోయి, జోషి, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న టీడీపీ యువనాయకుడు గౌరు జనార్దన్‌రెడ్డి

గడివేముల, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కరిమద్దెల గ్రామంలో శనివారం శ్రీకృష్ణ, వినాయక, సుబ్రమణ్యేశ్వర, నందీ, నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. అర్చకులు శివశంకర స్వామి, సోమశేఖర శర్మ, శ్రీనాథ్‌శర్మ చండీ యాగం, గణపతి హోమాలు చేశారు. పూర్ణకుంభం, కుంభాభిషేకాల అనంతరం నూత నంగా నిర్మించిన కృష్ణమందిరంలో విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రజలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గ టీడీపీ యువనాయకులు గౌరుజనార్ధన్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, శివారెడ్డి, రమణయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

90 శాతం పింఛన్ల పంపిణీ

పాములపాడు, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలో పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది మండలంలోని 13 పంచాయతీలలో 90 శాతం పంపిణీ పూర్తి చేసినట్లు తెలిపారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఎస్ఐ సురేశ్

వెలుగోడు, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు తమ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ సురేశ్ అన్నారు. శనివారం రాత్రి ఆయన పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీదును పురస్కరించుకొని గోవులను వధించరాదని అన్నారు. గోవధ నిషేధం అన్నారు. ఇతర జంతువులను సైతం ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఎక్కడ పడితే అక్కడ వధించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో మండ్ల శంకరరెడ్డి, గోవిందు, షబ్బీర్, నసురుల్లాఖాన్, ఇక్బాల్, ఖలీల్, హిదాయత్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ నూతన జీవితానికి నాంది

నంద్యాల మున్సిపాల్టి, మే 31 (ఆంధ్రజ్యోతి): పదవీ విరమణ నూత న జీవితానికి నాంది అని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలుగుగంగ ప్రాజెక్ట్ ఎస్ఈ శివప్రసాద్‌రెడ్డితో పాటు ఈఈ రాజశేఖర్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం శనివారం నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఉమ్మడి కర్నూల్ జిల్లా సీఈ కబీర్ బాషా, ఆర్అండ్‌బి సీఈ శ్రీనివాసరెడ్డి, ఎస్సార్ బీసీ స ర్కిల్ వన్, టూ ఎస్ఈలు పునవర్దన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఎస్సీ కృష్ణమోహన్ పాల్గొన్నారు

ఉద్యోగ విరమణ చేసిన అటెండర్‌కు..

నంద్యాల కల్చరల్: శ్రీశైల దేవస్థానంలో 43సంవత్సరాలుగా అటెండరుగా విధులు నిర్వహిస్తున్న సివి రమణ శనివారం ఉద్యోగవిరమణ చేశారు. ఈ సందర్భంగా సివి రమణకు ఆలయ ఈవో శ్రీనివాసరావు స్వామి అమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, జ్ఞాపికను అందజేసి ఆత్మీయ సత్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెగాలోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

- న్యాయాధికారులు అమ్మన్నరాజు, లక్ష్మి



మాట్లాడుతున్న న్యాయాధికారి అమ్మన్న రాజు

నంద్యాల క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): మెగా జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని మూడో అదనపు జిల్లా న్యాయాధికారి జడ్జి అమ్మన్నరాజు, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ న్యాయాధికారి లక్ష్మి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో పోలీస్ అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. జూలై 5వ తేదీన జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్ల ప్రకారం రాజీఅయ్యే కేసుల్లో కక్షిదారులను ప్రోత్సహించాలని సూచించారు. రాజీకాగల కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ మందా జావలి, పట్టణ సీఐలు సుధాకర్‌రెడ్డి, కంబగిరి రాముడు, మల్లికార్జునగుప్త, పీపీ శ్రీనివాసులు, లోక్‌అదాలత్ సిబ్బంది రామచంద్రారెడ్డి, ఉమాదేవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజం నిర్మిద్దాం

నంద్యాల కల్చరల్, మే 31(ఆంధ్రజ్యోతి): పొగాకు వాడకం మన ఆరోగ్యానికి తీవ్రహాని కలిగిస్తుందని పర్యావరణాన్ని కూడా నాశనం చేస్తుందని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దంత వైద్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం భారతిసీడ్స్ కార్యాలయంలో ఐడీఏ ఆధ్వర్యంలో 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం'ను నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు వాడకం-దుష్ఫలితాలపై కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ పొగాకులో కార్బన్ మోనాక్సైడ్, సైనేడ్ పదార్థాలు, ఊపిరితిత్తుల కాన్సర్‌ను కలుగజేస్తాయని తెలిపారు. నోటి, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. పొగాకు రహిత సమాజం కోసం అందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత శాస్త్రవేత్త డా. రవీంద్రనాద్, తెలుగుపండితులు అన్నెం శ్రీనివాసరెడ్డి, రచయతలు డా.నీలం వెంకటేశ్వర్లు, కవులు నీలకంఠమాచారి, రఫి, నందిరైతు సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ పరిధిలో ర్యాలీ..

జూపాడుబంగ్లా: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మౌనిక మాట్లాడుతూ బీడి, సిగరేట్ తదితర పొగాకుతో కూడినటువంటివి వాడకూడదని అన్నారు. దీంతో క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని చెప్పారు. ప్రస్తుతం ఎక్కువగా క్యాన్సర్‌బారిన పడి మృత్యువాత పడుతున్నారని, ప్రతి ఒక్కరు పొగాకును దూరం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



నంద్యాల : కరపత్రాలను విడుదల చేస్తున్న నిర్వాహకులు



జూపాడుబంగ్లా పీహెచ్‌సీ వద్ద..

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి
- మేకలబండలో పింఛన్లు పంపిణీ
- పాల్గొన్న కలెక్టర్, జేసీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, జేసీ

నంద్యాల ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం శ్రీశైలం దేవస్థానం పరిధిలోని మేకలబండ గ్రామంలో పింఛన్‌దారులకు కలెక్టర్ రాజకుమారి గనియా, ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. మేకలబండ చెంచు కాలనీలో కలెక్టర్, ఎమ్మెల్యేతో పాటు జేసీ విష్ణుచరణ్ పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అధోగతికి చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయండి : మాజీ ఎమ్మెల్యే



పోస్టరును ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూరు, మే 31(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండకడుతూ జూన్ 4వ తేదీన చేపట్టే వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తప్పుడు హామీలు గుప్పించి కూటమి ప్రభుత్వం 2024 జూన్ 4వ తేదిన జరిగిన ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించినట్లు చెప్పారు. అయితే ఏడాది కావస్తున్నా.. ఏఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ విధానాలతో ప్రజలకు మరిన్ని కష్టాలు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం సాగి స్తున్న వెన్నుపోటు విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 4న స్థానిక వైసీపీ కార్యాలయం నుంచి గౌడ్‌సెంటర్, తహసీల్దార్ కార్యాలయంవరకు ర్యాలీ ఉం టుం దన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి

వెలుగోడు: నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో మండల, గ్రామస్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పిలుపుమేరకు ప్రతి నియోజకవర్గంలో వెన్నుపోటు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలన్నారు.

మున్సిపాలిటీలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు

- అందుబాటులోకి వాట్సాప్ సేవలు
- మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వెంకటదాస్



పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్

నంద్యాల టౌన్, మే 31(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ వాట్సాప్ సేవలకు సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటుచేసినట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వెంకటదాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఇందులో దేవాలయాలు, ఆర్టీసీ, విద్య సేవలు, సివిల్ సప్లై, అన్నక్యాంటీన్లు, క్రీడలు, పంచాయతీ రాజ్, మైన్స్, ఫిర్యాదు పరిష్కరణ సేవలు, పురపాలక, రెవెన్యూ, పోలీసు వైద్యం, ఆరోగ్య కార్డుల సేవలు, పరిశ్రమలు, ఏపీ ఈడీబీ సేవలు వంటివి అరచేతిలో చూసుకోవచ్చు అన్నారు. ఏవైనా సమస్యలు ఉన్న వీటి ద్వారానే పరిష్కారం పొందవచ్చని, పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి



మాట్లాడుతున్న భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు

శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు, సుధాకర్

ఆత్మకూరురూరల్, మే31 (ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు, కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని సిద్దపల్లి నల్లకాలువ, వడ్లరామాపురం గ్రామాల్లో భారత వ్యవసాయ పరిశోధన మండలి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న, వరి, కంది, మినుము పంటల్లో సస్యరక్షణ చర్యలు, విత్తన శుద్ధి, తెగుళ్లు, పురుగుమందుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. పెట్టుబడులు తగ్గించుకుని సేంద్రియ వ్యవసాయం ద్వారా పంట దిగుబడిని పెంచుకుని లాభాలు ఎలా సాధించాలనే అంశాన్ని రైతులకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ ఆంజనేయ, ఏవోలు విష్ణువర్ధన్‌రెడ్డి, హేమలత, పట్టుపరిశ్రమ శాఖ అధికారి నాగేంద్ర, సర్పంచ్ వెంకటరమణ, ఏఈవో లతమ్మ, రైతు సేవాకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

'ఆర్యవైశ్య సంఘంపై ఆరోపణలు అవాస్తవం'

ఆత్మకూరు, మే 31(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘంపై తమ సంఘం కార్యదర్శి గురుప్రసాద్ చేసిన ఆరోపణలు అవాస్తమని ఆ సంఘం పట్టణా ధ్యక్షులు నరహరి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. ఆత్మకూరు ఆర్యవైశ్య మహిళా సంఘం ఎన్నికను ఏకగ్రీవంగా జరపడంపై వచ్చిన అభ్యంతరాలను ఆయన ఖండించారు. గత 12ఏళ్లుగా ప్రతి ఎన్నిక జిల్లా కమిటీ పెద్దలతో చర్చించి ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగిందని అదేకోవలోనే ఆత్మకూరు మహిళా సంఘం అధ్యక్షురాలిగా 15ఏళ్ల పాటు వ్యవహరించిన నరహరి విజయలక్ష్మీ స్వచ్ఛందంగా రాజీనామా చేయగా ఆమె స్థానంలో జీవరత్నమ అనే మహిళను నియమించినట్లు తెలిపారు. ఇది జీర్ణించుకోలేని గురుప్రసాద్ తమపనై తమ కులాన్ని, కమిటీని విలువను తగ్గించే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. కమిటీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన గురుప్రసాద్‌ను పట్టణ కార్యదర్శి బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఆసంఘం నాయకులు వేణుగోపాల్, విజయ్‌కుమమార్, శేగుకిరణ్, పాలాది వెంకట గణేష్, నాగఫణి, ఈపూరి శ్రీనివాసులు, ఇస్కాల కృష్ణ ఉన్నారు.

శ్రీశైలం జలాశయంలో యువకుడి మృతి

నంద్యాల ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్‌లో ఏకుల నిఖిల్ ఈతకు వెళ్లి మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం జరిగింది. జెన్‌కో ఉద్యోగి ఆశీర్వాదం డిప్యుటేషన్‌పై అనంతపురం జిల్లాలో పని చేస్తున్నారు. ఆయన కుమారుడు నిఖిల్ గుంటూరు జిల్లా పేరిచర్లలో డిప్లొమా కోర్సు చేస్తున్నాడు. సున్నిపెంటలోనే వారి కుటుంబం నివాసం ఉంటోంది. 10రోజుల క్రితం నిఖిల్ సెలవులకు సున్నిపెంటకు వచ్చాడు. శనివారం స్నేహితులతో కలిసి సరదాగా కృష్ణానదిలో ఈతకు వెళ్లాడు. బ్యాక్ వాటర్ ఉధృతంగా ఉండడంతో ప్రమాదవశాత్తూ నీటిలో గల్లంతయ్యాడు. స్నేహితులు స్థానిక మత్స్యకారులకు సమాచారం ఇవ్వడంతో వారు గంటల తరబడి వెతికారు. వరకు రాత్రి 8 గంటల సమయంలో మృత దేహం లభ్యమైంది. దీంతో సున్నిపెంటలో తీవ్ర విషాదం అలముకుంది.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

- మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు



ఆత్మకూరులో యోగాసనాలు చేస్తున్న దృశ్యం

ఆత్మకూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యమని మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరిం చుకుని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోని స్టేడియం నందు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు వేల ఏళ్ల చరిత్ర గల విశిష్ట సాధన ప్రక్రియ యోగా అని అన్నారు. యోగా సాధనకు ఆద్యుడు మహర్షి పతంజలి గురూజీనని ఆయన చేసిన సాధన మార్గమే ప్రపంచ మానవాళిని ఆరోగ్య వరప్రదాయినిగా నిలిచిందని చెప్పారు. మనిషి దైనందిన జీవితంలో యోగా సాధన ఎంతో అవసరమని అన్నారు. ఒత్తిడిని అధికమించి మానసిక ప్రశాంతతను పొందవచ్చునని తెలిపారు.

స్థానిక మోడల్ స్కూల్‌లో..

పాములపాడు: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. యోగాడేను పురస్కరించుకొని మండలంలోని వివిధ శాఖల అధికారులతో స్థానిక మోడల్ స్కూల్‌లో యోగా తరగతుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పాములపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో ఆసనాలు వేస్తున్న అధికారులు

విద్యతో దేనినైనా సాధించొచ్చు



పుల్లయ్య దంపతులను సన్మానిస్తున్న ఏపీ కార్మికశాఖ అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు

కోవెలకుంట్ల, మే 31 (ఆంధ్రజ్యోతి): సమాజంలో విద్యతో దేనినైనా సాధించవచ్చని ఏపీ కార్మికశాఖ అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు అన్నారు. శనివారం పట్టణంలోని వీఆర్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో హెచ్ఎం నాగేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయుడు పుల్లయ్య పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. గురువు పుల్లయ్యను చంద్రుడు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యనేర్పినప్పుడే శిష్యులున్నత శిఖరాలకు చేరుతారన్నారు. అందుకు నిదర్శనం నేనే అన్నారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెండేకంటి కిరణ్‌కుమార్, ఎంఈవోలు ఈశ్వరయ్య, రాజయ్య, రిటైర్డ్ హెచ్ఎం ఫక్కీరారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు దరఖాస్తు చేసుకోండి

ఆళ్లగడ్డ, మే 31 (ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ శనివారం తెలిపారు. 3 నుంచి 7తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మూడవ తరగతిలో ఎస్టీ 31, ఎస్సీ 5, బీసీ 2, ఓసీ 1, ఏఈక్యూ 1, సీట్లు ఉన్నాయన్నారు. నాలుగో తరగతిలో ఎస్టీ 33, ఐదో తరగతిలో ఎస్టీ 28, ఆరో తరగతిలో ఎస్టీ 18, ఏడవ తరగతిలో ఎస్టీ 5, ఉన్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత ధృవ పత్రాలతో సంప్రదించాలన్నారు. వివరాలకు సెల్ నెంబర్ 9676010006కు సంప్రదించాలన్నారు.

తగ్గిన ఆదాయం

దొర్నిపాడు, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో వెలసిన నాగేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి దేవస్థానానికి చెందిన ఆలయ భూములను శనివారం ఈవో బాలచెంచన్న ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఆలయాలకు చెందిన 52.04 ఎకరాలు వేలం వేయగా రూ.9.30 లక్షలకు దక్కించుకున్నారు. గత ఏడాది రూ.11.73 లక్షలకు పోగా, ఈ ఏడాది రూ.2.43 లక్షలు తగ్గిందని అన్నారు. కార్యక్రమంలో ఈవో వేణునాథరెడ్డి, నాగేంద్ర, వెంకట్రామిరెడ్డి, పల్లె శంకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ శివరామిరెడ్డి, రైతులు ఉన్నారు.

● కొండాపురం గ్రామంలో..

మండలంలోని కొండాపురం గ్రామంలో వెలసిన శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూములను ఈవో బాలచెంచన్న ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఆలయానికి చెందిన 28.01 ఎకరాలు వేలం నిర్వహించగా రూ.5,55,500 రైతులు దక్కించుకున్నారన్నారు. కార్యక్రమంలో ఈవో వేణునాథ్‌రెడ్డి, నాయకులు సిద్ధి సత్యనారాయణ, ఐరెడ్డి చిన్నశివారెడ్డి, పగిడెల శివనాగిరెడ్డి, చవ్వ రాజశేఖర్‌రెడ్డి, పవన్, శ్రీనివాసరెడ్డి, డీలర్ శివుడు, పగిడెల ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

బనగానపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి సాధించవచ్చని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేషన్ డీన్ జయలక్ష్మి అన్నారు. శనివారం యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో మహానంది వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వరిసాగులో సేంద్రియ ఎరువుల వాడకంపై పాతపాడు, తమ్మడపల్లె రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. డాక్టర్ పీవీ.గీత శిరీష మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలంగా ఉండే సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. డాక్టర్ శివజ్యోతి మాట్లాడుతూ మట్టి పరీక్ష ఆవశ్యకత సమగ్రపోషక యాజమాన్యం, సేంద్రియ ఎరువులు వాడే విధానం వివరించారు. రైతులకు సేంద్రీయ వ్యవసాయ కిట్లు పంపిణీ చేశారు.

బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

శిరివెళ్ల, మే 31(ఆంధ్రజ్యోతి) : బక్రీద్ పండుగను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలని శిరివెళ్ల సర్కిల్ సీఐ దస్తగిరి బాబు సూచించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్ఐ చిన్న పీరయ్య ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం మత పెద్దలతో శిరివెళ్ల పోలీస్ స్టేషన్‌లో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈద్గాలు, మసీదుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్యపు సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విజేతను అభినందించిన మంత్రి

బనగానపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి ఓపెన్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన కోవెలకుంట్ల పట్టణానికి చెందిన మోహన్ తేజను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శనివారం అభినందించారు. బెస్ట్‌ఫైటర్ అవార్డుతో పాటు టీం చాంపియన్ షిప్ మోహన్‌తేజ కైవసం చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఏటీ మార్షల్ అకాడమీ కోచ్ ఫయాజ్‌ను మంత్రి అభినందించారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉండాలి

సంజామల, మే 31(ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉండాలని సీఐ హనుమంత నాయక్ ఆదేశించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ రమణయ్య, ఏఎస్ఐ రామకృష్ణా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న కమిషనర్ హరిప్రసాద్

బేతంచెర్ల, మే 31 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కౌన్సిలర్లు మొర పెట్టుకున్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన కౌన్సిలర్ల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో చేపట్టే అభివృద్ధి పనులపై అజెండాలను చదివి వినిపించారు. పట్టణంలోని 8వ వార్డులో డ్రైనేజీలు, రోడ్డు సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వార్డు కౌన్సిలర్ దస్తగిరమ్మ సభ దృష్టికి తెచ్చారు. కోఆప్షన్ మెంబరు ఎల్లయ్య మాట్లాడుతూ ఆయా వార్డుల్లో జరగాల్సిన అభివృద్ధి పనులు సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు పలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని వచ్చేవారిపై కేసులు నమోదు చేస్తారా? అని అనడంతో టీడీపీ కౌన్సిలర్ రామాంజనేయులు జోక్యం చేసుకుని ఎవరిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కమిషనర్ కృషి చేస్తున్నారని అన్నారు. దాంతో ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. 6వ వార్డు కౌన్సిలర్ ఆదిలక్ష్మి, 13వ వార్డు కౌన్సిలర్ నంద్యాల కుమారి , కౌన్సిలర్ ఇబ్రహీం, 3వ వార్డు కౌన్సిలర్ మధు మాట్లాడారు. పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో కమిషనర్ హరిప్రసాద్, వార్డుల కౌన్సిలర్లతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లీ అవస్థలు?

- నిలిచిన బీపీహెచ్ భవన నిర్మాణాలు
- బిల్లుల చెల్లింపులో గత ప్రభుత్వ అలసత్వం
- ఈ ప్రభుత్వంలోనైనా పూర్తయ్యేనా?

కొలిమిగుండ్ల, మే 31 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో సామాజిక ఆరోగ్య కేంద్రాలకు దూరంగా, రూరల్ ప్రాంతాల్లో ఉన్న పీహెచ్‌సీలను గుర్తించి బీపీహెచ్ (బ్లాక్ పబ్లిక్‌హెల్త్)యూనిట్లు మంజూరు చేశారు. వ్యాధి నిర్ధారణ కోసం పట్టణాలకు వెళ్లే పరిస్థితి లేకుండా బీపీహెచ్ కేంద్రాల్లోనే ఉచితంగా 30రకాల పరీక్షలు చేయాలన్నది ప్రధాన ఉద్దేశం. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఏడు బీపీ హెచ్ యూనిట్లు ఏర్పాటుకు పూనుకున్నారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.50లక్షల చొప్పున రూ.3.50కోట్ల నిధులతో నిర్మాణాలు ప్రారంభించారు. జిల్లాలోని కొలిమిగుండ్ల, నొస్సం, ప్యాపిలి, పాములపాడు, శిరివెళ్ల, గడివేముల, బండిఆత్మకూరు ఉన్నాయి. ఆర్ అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బీపీహెచ్ యూనిట్ల నిర్మాణాలు నిధులలేమితో లక్ష్యాన్ని చేరుకోలేక చతికిల పడ్డాయి. కొన్నిచోట్ల భవనాలు పూర్తికాగా, మరి కొన్ని చోట్ల వివిధ దశల్లో ఆగిపోయాయి. నాడు-నేడు కింద విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చామని గొప్పలు చెప్పుకున్న గత వైసీపీ ప్రభుత్వం, బీపీహెచ్ యూనిట్లకు బిల్లులు చెల్లించకుండా ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసింది. దీంతో ఆయా ప్రాంతాల్లోని గ్రామీణ ప్రజలు వ్యాధుల నిర్ధారణ పరీక్షల కోసం, పట్టణాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

బిల్లుల చెల్లింపు జాప్యంతోనే..

ఏడాదిలోపు పూర్తి కావాల్సిన భవన నిర్మాణాలు మూడు సంవత్సరాలైనా పూర్తి కాకపోవడానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్న విమర్శలు ఉన్నాయి. భవన నిర్మాణాలు ప్రారంభించి, 75శాతం పూర్తి చేసినా గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయడంలో జాప్యం చేయడంతోనే నిర్మాణాలు ఆగిపోయాయని పలువురు విమర్శిస్తున్నారు. కొన్ని చోట్ల భవనాలు పూర్తయినా, సాంకేతిక సమస్యలతో ప్రారంభం కాలేదు. అయితే సక్రమంగా బిల్లులు చెల్లించి ఉంటే ఈ ఏడాదిలో బీపీహెచ్ యూనిట్ల భవనాలు పూర్తయ్యేవని పలువురు పేర్కొంటున్నారు.

ప్రభుత్వం దృష్టి సారించాలి

రాష్ట్ర ప్రభుత్వమైనా బీపీహెచ్ యూనిట్లపై దృష్టి పెట్టాలని గ్రామీణులు కోరుతున్నారు. భవన నిర్మాణాలు పూర్తిచేసి, సిబ్బందిని నియమిస్తే పేదల ఇక్కట్లు తొలగిపోతాయన్నారు. 30 రకాల దీర్ఘ, స్వల్పకాలిక వ్యాధుల నిర్ధారణ, ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. త్వరగా వీటిని అందుబాటులోకి తీసుకరావాలని కోరుతున్నారు.



కొలిమిగుండ్లలో అసంపూర్తిగా ఉన్న బీపీహెచ్ భవనం

త్వరలో పనులు ప్రారంభిస్తాం

ప్రభుత్వం మారడంతో బీపీహెచ్ భవన నిర్మాణాలు ఆగిపోయాయి. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాలమేరకు త్వరలోనే తిరిగి పనులు ప్రారంభిస్తాం. త్వరితగతిన పూర్తిచేసి వైద్య శాఖకు అప్పగిస్తాం.

- సునీల్‌రెడ్డి, డీఈ, ఆర్అండ్‌బీ

ఘనంగా వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

బనగానపల్లె, మే 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుకూరు గ్రామంలో వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో రోడ్లు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి, అంబాల ప్రభాకర్‌రెడ్డి, గ్రామ టీడీపీ శ్రేణులు, గ్రామ ప్రజలు, వేదపండితులు మంత్రి బీసీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చల్లామద్దిలేటి, వల్లెపుశంకర్, గ్రామ పెద్దలు, భక్తులు హాజరయ్యారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం పలుకూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంత్రి పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈవో బాలాంజనేయులు, గ్రామ సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

జనని సురక్ష సీఈవోపై చర్యలు తీసుకోండి

పట్టణంలో జనని పరస్పర సహకార మహిళా బ్యాంకు సీఈవో ఆకుల వెంకటరమణపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. పలువురు తమ సమస్యలను మంత్రికి అర్జీల రూపంలో విన్నవించారు. జననీబ్యాంకులో మోసపోయిన మహిళలు మంత్రి బీసీని తమ గోడు వివరించారు.



మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని సన్మానించిన కమిటీ సభ్యులు

వాల్మీకులకు న్యాయం చేస్తాం

డోన్ రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మండలంలోని వెంకటాపురం గ్రామ ప్రధాన సర్కిల్ రోడ్డులో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, టీడీపీ నాయకుడు కేఈ రుద్రఫణిగౌడు పాల్గొని పూజలు చేశారు. అనంతరం డోన్ వాల్మీకి సంఘం నాయకుడు, డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీలం భాస్కర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బోయ వాల్మీకి కార్పొరేషన్ ఫెడరేషన్ డైరెక్టర్లు వలసల రామకృష్ణ, మురళి, సంజీవ లక్ష్మి, మంజునాయుడు, న్యాయవాది శివరామకృష్ణ, వెంకటాపురం వాల్మీకి నాయకులు పెద్దయ్య, శేఖర్, వాల్మీకి విగ్రహ దాత, వెంకటనాయునిపల్లె గ్రామ సర్పంచ్ సీలం చంద్రశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

● వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే కోట్ల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు. అలాగే మండలంలోని ఉంగరానిగుండ్ల గ్రామ సమీపంలో చెరువు నిర్మాణానికి ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో టీడీపీ అబ్జర్వర్ కేసీ హరి, మాజీ ఎంపీపీ శేషఫణిగౌడు, టీడీపీ నాయకులు ఓబులాపురం శేషిరెడ్డి, ఉంగరానిగుండ్ల చిన్న మద్ది, ఎంపీడీవో వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏనుగమర్రి గ్రామంలో ..

ప్యాపిలి: మండలంలోని ఏనుగమర్రిలో శనివారం వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే పేదలకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీ ఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావుయాదవ్, ప్రభాకర్‌రెడ్డి, వై లక్ష్మీనారాయణయాదవ్, మోపూరి రామక్రిష్ణ, కర్ణం మోహన్, అరిగెల శంకర్, సుదర్శన్, వెంకటరాముడు, రాము, భానుప్రసాద్, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, మహేంద్ర, లక్ష్మణస్వామి, నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి

రుద్రవరంలో..

రుద్రవరం: మండల కేంద్రంలో శనివారం మధ్య లక్ష్మీదేవి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అర్చకులు శేషఫణిశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హోమాలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో భక్తులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ మే 31(ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్యానికే తాము మొదటి ప్రాధాన్యం ఇస్తామని, ఎలాంటి విమర్శలను లెక్క చేసేది లేదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ డాక్టర్ రాంలింగారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అందరు కలిసికట్టుగా పనిచేసి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, రోడ్లపై అడ్డంగా ఉన్న బంకులను తీసేయాలన్నారు. ఇందుకోసం ఒక కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. పెద్దచింతకుంట నుంచి నాగిరెడ్డి పల్లె వరకు డ్రైనేజీ ఏర్పాటుకు మాస్టార్ ప్లాన్ తయారు చేసినట్లు వివరించారు. మటన్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, క్వాలిటీ, శుభ్రత లేని మాంసాన్ని విక్రయిస్తున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం కౌన్సిలర్లు వారి పరిధిలోని పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తెచ్చారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, సీఐ యుగంధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, వివిధ ప్రాంతాల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

● వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు



పూజల్లో పాల్గొన్న బీసీ ఇందిరమ్మ, నాయకులు

కొలిమిగుండ్ల, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండంలోని బి.ఉప్పలూరు గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. వేడుకలకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ హాజరు కాగా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సీనియర్ నాయకులు ఐవీ పక్కీరారెడ్డి, ఉగ్రసేనారెడ్డి తదితరులతో కలిసి బీసీ ఇందిరమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని ఎస్.చెన్నంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30మంది సమరసత స్వయం సేవకులు భక్తులకు సేవలందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొని పూజలు నిర్వహించారు.

కరాటేతో ఆత్మరక్షణ



విద్యార్థికి సర్టిఫికెట్ అందిస్తున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

బనగానపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): కరాటేతోనే ఆత్మరక్షణ పొందవచ్చని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జెన్ స్పోర్ట్స్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ప్రతిభ కనబరచిన కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్లు బీసీ రాజారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రతిరోజు వ్యాయామం తప్పకుండా చేయాలన్నారు. కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ ఏపీ అధ్యక్షుడు కోలా ప్రతాప్, కోడూరు రవితేజారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, అన్వర్‌హుసేన్, కళ్యాణ్, సూర్యవంశీ పాల్గొన్నారు.

కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి

● ఐటీఐ ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి

డోన్ రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 4న 1నుంచి 293 మెరిట్ గల అభ్యర్థులు, 5న 294నుంచి 558 మెరిట్ గల అభ్యర్థులు డోన్ ఐటీఐలో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని అన్నారు. సీటు రాని అభ్యర్థులకు మళ్లీ ఈ నెల 9న ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఐఎంసీ కోటా ద్వారా సీటు కావాల్సిన వారు ఐఎంసీ కమిటీని సంప్రదించాలన్నారు. అడ్మిషన్ పొందిన వారికి ట్రేడ్ మార్చుకునేందుకు అవకాశం లేదని తెలిపారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న అర్చన

ప్యాపిలి, మే 31 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అర్చన ప్రతిభ కనబరిచారు. పోటీల్లో సిల్వర్ పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

హక్కులపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ఎస్ఐ మల్లికార్జునరెడ్డి

కోవెలకుంట్ల, మే 31 (ఆంధ్రజ్యోతి): దళితులు హక్కులపై అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం గుంజలపాడు గ్రామంలోని దళిత కాలనీలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చట్టాలపై అవగాహ కల్పించారు. ప్రభుత్వ పథకాలు పొంది ఆర్థికాభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్ర మంలో తహసీల్దారు పవన్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో వరప్రసాదరావు, అగ్రికల్చర్ ఏవో నిరంజన్, ఎస్సీ, బీసీ హాస్టళ్ల వార్డెన్లు పాల్గొన్నారు.

పొగాకుకు దూరంగా ఉండాలి

రుద్రవరం, మే 31 (ఆంధ్రజ్యోతి): పొగాకుకు దూరంగా ఉండాలని వైద్యాధికారి బాబు సూచించారు. పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా శనివారం నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పొగాకు మనిషి ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందన్నారు. పొగాకు వాడే ప్రతి ఒక్కరూ ఊపిరితిత్తుల వ్యాధి బారిన పడుతున్నారన్నారు. క్యాన్సర్, గుండెపోటుకు దారి తీస్తుందన్నారు. పొగాకు మానడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

శిరివెళ్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో..

శిరివెళ్ల: పొగాకు ఉత్పత్తులను సేవించడం ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని శిరివెళ్ల పీహెచ్‌సీ వైద్యులు ముఖేష్, ఆంజనేయులు, సీహెచ్‌వో రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పీహెచ్‌సీ నుంచి గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాలను వారు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన యోగా శిక్షణ

ఉయ్యాలవాడ, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో ఐదురోజులుగా జరుగుతున్న యోగా శిక్షణ శనివారంతో ముగిసినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. శనివారం తహసీల్దారు శ్రీనివాసులుతో కలిసి ఆయన మాట్లాడారు. మండలంలోని 11 సచివాలయాల నుంచి 99 మంది ఉద్యోగులకు యోగాపై సంపూర్ణంగా శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ వెంకటేశ్వర్‌రావు, వైద్యసిబ్బంది ఉన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

ఆళ్లగడ్డ, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పడకండ్ల సమీపంలోని శారదానగర్‌లో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం కన్నులపండువగా సాగింది. నూతన విగ్రహాల పునఃప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా వేద పండితులు గణపతి, శ్రీవల్లిదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి నవగ్రహ దేవతా కలశ స్థాపన ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు కోట సంజీవరాయుడు, కంచర్లబాల గురువయ్య, కాలువ బాలనరసయ్య, నెట్ల పద్మనాభం, జయరామిరెడ్డి, నరసింహుడు, బాలనరసయ్య, లక్ష్మిరెడ్డి, రవి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల కసరత్తు

డోన్ టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు. శనివారం పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద వాహనాలు ఉండేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు అడ్డదిడ్డంగా నిలబడడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హోంగార్డులు నాగరాజు, నబీ రసూల్, గోపి ఉన్నారు.

చౌక దుకాణాల తనిఖీ

రుద్రవరం, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటకొండ, యల్లావత్తుల, చిన్నకంబూరు గ్రామాల్లో చౌక దుకాణాలను తహసీల్దారు మల్లికార్జునరావు శనివారం తనిఖీ చేశారు. చౌక దుకాణాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని డీలర్లకు సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలన్నారు. అలాగే డిప్యూటీ తహసీల్దారు చంద్రశేఖరయ్య మాట్లాడుతూ మండలంలోని చౌక దుకాణాల డీలర్లతో కార్యాలయంలో సమీక్షలు నిర్వహించామన్నారు.

రెండో విడత పుస్తకాలు, బ్యాగులు మంజూరు

కొలిమిగుండ్ల, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలలకు సంబంధించి ప్రభుత్వం సర్వేపల్లి రాధాక్రిష్ణ విద్యామిత్ర పథకం కింద రెండవ విడత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు మంజూరు చేసినట్లు మండల విద్యాధికారి అబ్దుల్‌కలాం శనివారం వెల్లడించారు. రెండవ విడత 13వేల పాఠ్య పుస్తకాలు కార్యాలయానికి చేరినట్లు ఆయన తెలిపారు. మరోవైపు విద్యార్థుల స్కూల్ బ్యాగులు అందుబాటులోకి వచ్చాయన్నారు.

సిద్ధేశ్వరం నిర్మాణంతో రాయలసీమకు ప్రయోజనం

శిరివెళ్ల, మే 31(ఆంధ్రజ్యోతి) : సిద్ధేశ్వరం అలుగు రాయలసీమ రైతులకు ప్రయోజకరంగా ఉంటుందని రైతు సంఘం నాయకుడు మనోజ్ కుమార్ అన్నారు. రాయలసీమ సాగు నీటి సాధన సమితి పిలుపు మేరకు సంగమేశ్వరం వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభకు మండలంలోని కోటపాడు గ్రామం నుంచి రైతు సంఘం నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రెడ్డి, జయసింహారెడ్డి, చిన్న కులాయిరెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.